www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 08 | వెల : 5.00

ప్రజానావ ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న
ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
✆ : 99484 33277 / 7288825681

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad
హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 79 | శుక్రవారం | 30 ఆగస్టు 2024

# సీఎం రేవంత్‌కు సుప్రీం చివాట్లు

- కవిత బెయిల్ వ్యాఖ్యలపై దుమారం
- సీఎం స్థాయి వ్యక్తి చేసే వ్యాఖ్యలేనా?
- ఓటుకు నోటు కేసు సందర్భంగా ధర్మాసనం ఆగ్రహం



**న్యూఢిల్లీ:** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ వచ్చిన విషయంలో సిఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై సుప్రీం ధర్మాసనం తీవ్రంగా స్పందించింది. కేసీఆర్, కేంద్రంలోని అధికార బీజేపీ మధ్య డీల్ కుదరడంతోనే బెయిల్ వచ్చిందంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్ట్ స్పందించింది. వ్యక్తులు, రాజకీయ పార్టీల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని నిందితులకు తామ బెయిల్ ఇస్తామా అని ప్రశ్నించింది. 2015 నాటి ఓటుకు నోటు కేసును

మిగతా 2 లో



2 లో..

## హర్యానా మాజీ సీఎం హుడాకు షాక్

మనీలాండరింగ్ కేసులో ఈడీ చర్యలు
రూ.834 కోట్ల విలువైన ఆస్తుల అటాచ్



# తండ్రి కేసీఆర్‌ను కలిసిన కవిత

## గుండెలకు హత్తుకున్న కేసీఆర్ ఇద్దరిలోనూ భావోద్వేగ క్షణాలు

**గజ్వే ల్, ప్రజానావ:** ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బెయిల్ వచ్చిన తరువాత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన తండ్రి, బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ని గురువారం కలిశారు. హైదరాబాద్ నుంచి ఉదయాన్నే బయల్దేరిన ఆమె ఎర్రవల్లిలో ఉన్న ఫాంహౌజ్‌కి చేరుకున్నారు. ఆమె వెంట భర్త అనిల్, కుమారుడు కూడా ఉన్నారు. ఆమెకు కేసీఆర్ కుటుంబ సభ్యులు ఆత్మీయ స్వాగతం పలికారు. కవితకు బెయిల్ రావడంపై కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్.. కవితను చూసిన వెంటనే ఆమెను గుండెలకు హత్తుకున్నారు. ఈ సందర్భంగా ఇరువురు భావోద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఆమె కేసీఆర్ పాదాలకు నమస్కరించారు. ఓ వైపు అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలవ్వడం, మరోవైపు కవిత అరెస్ట్, ఇంకోవైపు లోక్ సభ ఎన్నికల్లో సున్నా సీట్లకు పరిమితం కావడంతో

మిగతా 2 లో

# హైడ్రా పేరుతో అవినీతికి పాల్పడితే ఖబర్దార్



## డబ్బులు వసూలు చేస్తే తాట తీస్తాం

## సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక

విజిలెన్స్ పెట్టాలని అధికారులకు ఆదేశాలు
అక్రమ నిర్మాణాలకు అనుమతించిన అధికారులపై నజర్

**హైదరాబాద్, ప్రజానావ:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ప్రభుత్వ ఆస్తులు, చెరువులు, కుంటలు, నాలాల పరిరక్షణే ధ్యేయంగా ఏర్పాటైన హైడ్రాకు స్వేచ్ఛ ఉండటంతో జెట్ స్పీడ్‌లో దూసుకెళ్తుంది. తన, మన అనే భేదం లేకుండా అక్రమణ అని తేలితే చాలు యాక్షన్‌లోకి దిగి పని పూర్తి చేస్తోంది. గంటల వ్యవధిలో పెద్ద పెద్ద భవంతులను నేలమట్టం చేస్తోంది. హైడ్రా దూకుడుతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఎప్పుడు ఎక్కడి నుండి వచ్చి తమ అక్రమ కట్టడాలను నేల మట్టం చేస్తారోనని భయంతో

మిగతా 2 లో

> హైడ్రా పేరు చెప్పి కొందరు అవినీతికి పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో ఇచ్చిన నోటీసులను అడ్డుపెట్టుకొని డబ్బులు అడుగుతున్నట్లు తెలిసిందన్నారు. అమాయకులను భయపెట్టి డబ్బు వసూలు చేస్తున్నారని, కొన్ని చోట్ల రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ అధికారులపై కూడా ఫిర్యాదులు వచ్చాయని సీఎం చెప్పారు. అక్రమంగా డబ్బు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వసూళ్లకు పాల్పడే వారిపై దృష్టి పెట్టాలని ఏసీబీ, విజిలెన్స్ అధికారులను సీఎం ఆదేశించారు.



2 లో..

## ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర

- త్వరలోనే వివరాలు బయటపెడతాం
- మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడి

## రేవంత్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం

- ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాలకు నోటీసులు
- దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో పలు నిర్మాణాలకు అందచేత
- సీఎం రేవంత్ సోదరుడి ఇంటికీ నోటీసుల అతికింపు

3 లో..









2 లో..

## పేదల ఇళ్ల జోలికి వస్తే ఊరుకోం

ఎంపీ ఈటెల రాజేందర్ హెచ్చరిక

# పూర్తిస్థాయిలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు

- సబ్‌ప్లాన్ అమలుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి
- దళిత గిరిజన జీవితాల్లో మార్పు వచ్చేలా చర్యలు
- ఉన్నతస్థాయి సమీక్షలో డిప్యూటి సీఎం భట్టి



**హైదరాబాద్, ప్రజానావ:** ఎస్సీ ఎస్టీల జీవితాల్లో వెలుగులు నింపడానికి ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని వంద శాతం పూర్తి స్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో

మిగతా 2 లో

## మమతా బెనర్జీ నివాసంపై దాడికి కుట్ర

ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు

2 లో..



## తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ వర్షాలు

ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసిన వాతావరణ శాఖ

2 లో..



3 లో..

## సాగర్‌కు కొనసాగుతున్న వరద

18 గేట్లు ఎత్తి నీటి విడుదల

# సీఎం రేవంత్‌కు సుప్రీం చివాట్లు

(మొదటిపేజీ తరువాయి)

మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరుతూ దాఖల్కెన పిటిషన్‌పై విచారణ సందర్భంగా న్యాయమూర్తులు జస్టిస్ బ్కెఆర్ గవాయ్, పీకే మిశ్రా, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను న్యాయమూర్తులు తప్పుబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి తరపున వాదించిన లాయర్లు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి సుప్రీంకోర్టు పట్ల గౌరవంతో ఉండాలని, రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రం సరికాదని కోర్ట్ వ్యాఖ్యానించింది. 'ఇలాంటి ప్రవర్తన కలిగిన వ్యక్తి సీఎం పదవిలో ఉన్నారు. కాబట్టి కేసును బదిలీ చేయాలంటూ పిటిషనర్ కోరినట్టు వేరే రాష్ట్రానికి బదిలీ చేయమంటారా?' అంటూ అడ్వకేట్లు ముకుల్ రోహత్గీ, సిద్దార్థ్ లూథ్రాలను న్యాయమూర్తులు ప్రశ్నించారు. మరోసారి ఇలా జరగదని వారు కోర్టుకు హావిరీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలు బహిరంగంగా ప్రచురితమయ్యాయని, పోలీసులు ఏద్కెనా చేస్తే వారిని వీధిలో కొడతారేమో అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. ' ఆయన ఏమన్నారో వీరీరు చదివారా. ఒకసారి చదవండి. ఒక ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే అనుమానాలు కలగజేస్తాయి' అని జస్టిస్ గవాయి అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి ఇలాంటి ప్రకటనలు చేయాలా?. రాజకీయ నాయకులు, న్యాయవ్యవస్థ మధ్య పరస్పర గౌరవం ఉండాలి. రాజకీయ కారణాలతో మేము ఆదేశాలు జారీ చేశామని ఏ వ్యక్తయినా ఎలా చెప్పగలరు?. వీరీరు మమ్మల్ని గౌరవించనంత మాత్రాన మేము వీరీ కేసు విచారణను వేరే చోటికి బదిలీ చేస్తామా. ఇది దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం. నిన్ననే మహారాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శికి (అటవీ, రెవెన్యూ శాఖ) నోటీసులు జారీ చేశాం. ఏద్కెనా రాజకీయ పార్టీని సంప్రదించిన తర్వాత మా ఆదేశాలను జారీ చేస్తామా?. మనస్సాక్షి, ప్రమాణం చేసిన విధంగా మేము మా విధులను నిర్వహిస్తాం' అని సుప్రీంకోర్ట్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా ఓటుకు నోటు కేసు బదిలీపై విచారణ విషయానికి వస్తే రేవంత్ రెడ్డి సాక్షులను ప్రభావితం చేయగలరని, సాక్ష్యాలను తారుమారు చేయగలరని పిటిషనర్ల తరపు లాయర్లు వాదించారు. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేస్తున్నట్టు సుప్రీంకోర్ట్ తెలిపింది.

# హైడ్రా పేరుతో అవినీతికి పాల్పడితే ఖబర్దార్

(మొదటిపేజీ తరువాయి)

గజ గజ వణికిపోతున్నారు అక్రమణదారులు. ఏర్పాట్కెన రోజుల వ్యవధిలోనే తన విధానమేంటో స్పష్టం చేసిన హైడ్రా.. సామాన్య ప్రజల నుండి బడా నేతలు, సెలబ్రిటీలకు చెందిన అక్రమ కట్టడాలను కూల్చి పడేసింది. అయితే, కూల్చివేతల సమయంలో కొన్ని చోట్ల హైడ్రాకు ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. అధికారులు అనుమతి ఇస్తేనే తాము నిర్మించుకున్నామని.. ఇందులో తమ తప్పేముందని హైడ్రా అధికారులను నిలదీస్తున్నారు పలువురు నిర్మాణదారులు. ఈ క్రమంలో హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్లలో అక్రమ నిర్మాణాలకు అనుమతులిచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని హైడ్రా డిసైడ్ అయినట్లు సమాచారం. మొదటి స్టేజ్‌లో భాగంగా ఎఫ్టీఎల్ పరిధిలో కట్టడాలకు అనుమతులు ఇచ్చిన అధికారులపై యాక్షన్ తీసుకోవాలని ఫిక్స్ అయ్యిందట హైడ్రా. అనంతరం బఫర్ జోన్లలో నిర్మాణలకు అనుమతులిచ్చిన అధికారుల వివరాలు సేకరించి వారిపై చర్యలు తీసుకునేందుకు సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఆరుగురు అధికారులపై క్రిమినల్ కేసుల నమోదుకు హైడ్రా సిఫార్స్ చేసినట్లు సమాచారం. చందానగర్ జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్, హెచ్ఎండీ అసిసెంట్ ఆఫీసర్, గండిపేట సూపరింటెండెంట్, నిజాంపేట మున్సిపల్ కమిషనర్, సర్వేయర్, నిజాంపేట ఎమ్మార్వోలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సైబరాబాద్ కమిషనర్‌కు హైడ్రా సిఫార్స్ చేసినట్లు సమాచారం.

ఇప్పటి వరకు అక్రమ కట్టడాలను కూల్చిన హైడ్రా.. ఇకపై ఇల్లీగల్ కన్ స్ట్రక్షన్స్ కు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలకు సిద్ధం కావ డంతో సంబంధిత శాఖ అధికారుల్లో దడ మొదల్కెంది.

# ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర

**త్వరలోనే వివరాలు బయటపెడతాం**
**మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడి**

**హైదరాబాద్, ప్రజానావ:** ఫోర్త్ సిటీ పేరుతో ప్రభుత్వ భూములు కొల్లగొట్టే కుట్ర జరుగుతోందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సంచలన ఆరోపణలు చేశారు. దీనికి సంబంధించి తమవద్ద ఆధారాలు ఉన్నాయని, సమయం వచ్చినప్పుడు వెల్లడిస్తామని అన్నారు. కందుకూరులో 385 ఎకరాలు సర్వే నంబర్ 9లో ప్రభుత్వ భూమిని కొల్లగొట్టడానికి సర్వే చేస్తున్నారని.. తుక్కుగూడలో 25 ఎకరాలు సర్వే నంబర్ 895లో పేద రైతుల దగ్గర బినావిరీల పేరుతో తీసుకుంటున్నారని.. ముచ్చర్లలో ప్రభుత్వంలో పెద్దలుగా చలామణీ అవుతున్న తమ్ముళ్ల పీఏల పేరువిరీద భూములు కొంటున్నారన్నారు. సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు బయటపెడుతానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ తగ్గిందని.. రేవంత్ రెడ్డి దగ్గర ఉండి డీకే అరుణను గెలిపించారని విమర్శించారు. మోదీతో మాట్లాడుకొని వచ్చి తెలంగాణలో బీజేపీ ఎంపీలను రేవంత్ రెడ్డి గెలిపించారన్నారు. రుణమాఫీపై తాము రిపోర్ట్ ఇస్తే రేవంత్ రెడ్డి సీఎం పదవిలో ఉండి ఎందుకని ప్రశ్నించారు. ప్రజల కోసం పోరాడే బాధ్యతను ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఇచ్చారన్నారు. సీఎం స్థాయిలో ఉండి సుప్రీంకోర్టు తీర్పును తప్పుబట్టడం నేరమని హరీశ్‌రావు అన్నారు. వక్రబుద్ధి ఉంటే అన్ని వంకరగా కనిపిస్తాయని.. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డికి బెయిల్ బీజేపీ ఇస్తేనే వచ్చిందా..? అంటూ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు మొట్టికాయలు వేసిందన్నారు. కవిత బెయిల్ విషయంలో న్యాయం, ధర్మం గెలిచిందని.. ఈడీ, సీబీఐపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందన్నారు. సిసోడియాకు బెయిల్ వస్తే బీజేపీతో పోరాటం.. కవితకు బెయిల్ వస్తే బీజేపీతో లాలూచీనా..? అంటూ నిలదీశారు. కవితకు బెయిల్ రావడాన్ని కేశవరావు స్వాగతించారన్నారు. బుద్ధ భవన్, జీహెచ్ఎంసీ కార్యాలయం నాలాపై ఉన్నాయని.. మొదట వాటిని కూల్చాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. తమ ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి భవనాలు ఎలా కూలగొడుతారని ప్రశ్నించారు. నెక్లెస్ రోడ్, లుంబినీ పార్క్, హెూటల్స్, క్లబ్స్ దేని కింద ఉన్నాయని ప్రశ్నించారు. వీరీర్‌ఆలం, ఉప్పల్, రామంతాపూర్ చెరువులో పెద్దపెద్ద టవర్లు ఉన్నాయని.. అవన్నీ పట్టాభూములు.. వారికి పరిహారం ఇవ్వాలన్నారు. మంత్రి పొంగులేటి నివాసం నుంచి డ్రైనేజీ నీళ్లు ఎక్కడికి పోతున్నాయని.. ముఖ్యమంత్రి పరోక్షంగా తనమంత్రిని తిడుతున్నారా? అంటూ చురకలంటిం చారు. ప్రతిపక్షాలను టార్గెట్ చేయడం మంచిదికాదన్నారు. చిత్తశుద్ధి ఉంటే హైడ్రా పరిధిలోని ఆక్రమణలు కూల్చివేయాలన్నారు. చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్, నాలాలపై ఉన్న ఆస్తులను కూల్చివేయాలన్నారు.

కాళేశ్వరం మరమ్మతుల విషయంలో నాకే అవకాశం ఇస్తామన్నారని.. నేను సిద్ధపడితే రేవంత్‌రెడ్డి తోక ముడిచారని విమర్శించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి భూమిపూజ చేస్తే మంత్రులు కూడా లేరన్నారు.

# పేదల ఇళ్ల జోలికి వస్తే ఊరుకోం

**ఎంపీ ఈటెల రాజేందర్ హచ్చరిక**



**హైదరాబాద్, ప్రజానావ:** పేదల ఇండ్ల జోలికి వస్తే సహించేది లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్ పరిధి బోయిన్ చెరువును(ఃనీవతిని జూనీనిట) ఎంపీ ఈటల రాజేందర్, డివిజన్ కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్‌లు సందర్శించారు. గత 40 సంవత్సరాలకు పైబడి ఇక్కడ కూలి పని చేసుకుంటు జీవిస్తున్నామని స్థానికులు ఆయనకు వివరిం చారు. అప్పటి నుంచి మున్సిపల్ ట్యాక్స్ రసీదులు, విత్యుల్ బిల్లుల రసీదులు ఆయనకు చూపించారు.ప్రస్తుతం రెవెన్యూ విభాగం అధికారులు ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ పరిధి అంటూ నోటీసులు ఇస్తున్నారని ఎంపీతో స్థానికులు వాపోయారు. అనంతరం ఎంపీ ఈటల మాట్లాడుతూ.. కూలి పని చేసుకొని జీవించే నిరుపేదలు 1980 నుంచి ఇండ్లు కట్టుకొని నివాసముంటున్న వారికి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నేతృత్వంలో రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేయడం శోచనీయం అన్నారు. ఇక్కడి పేదలు ఇండ్లు కట్టుకున్నప్పుడు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించలేదా అని ఆయన ప్రశ్నించారు. పేదల ఇండ్లకు హైడ్రా(ఊవటతీజీ) పేరుతో ఆటంకం కల్పిస్తామంటే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు. అధికారులు చేస్తున్న పొరపాటును గుర్తించకుండా ప్రభుత్వాలు పేదలపై విరుచుకు పడడం సరికాదన్నారు. హైడ్రా నిరుపేదలను వదిలి బడా బాబులపై తమ ప్రతాపాన్ని చూపించాలని హితవు పలికారు.

# తండ్రి కేసీఆర్‌ను కలిసిన కవిత

(మొదటిపేజీ తరువాయి)

బీఆర్ఎస్ శ్రేణులు నిరాశలో మునిగిపోయాయి. అయితే చాన్నాళ్ల తరువాత కేసీఆర్ ముఖంలో ఇవాళ ఉత్సాహం, సంతోషం కనిపించిందని ఆ పార్టీ నేతలు అంటున్నారు. కవితను అక్రమంగా నిర్బంధించారని చివరికి సత్యమే గెలిచిందని చెబుతున్నారు. కవిత రాకతో ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు. అయితే జీవన్ రెడ్డి కవిత కాళ్లకు నమస్కారం చేయడం విమర్వలకు దారితీస్తుంది. కవిత ఇంట్లోకి ప్రవేశించే ముందు అక్కడే ఉన్న జీవన్ రెడ్డి ఆమెకు పాదాభివందనం చేశారు.

# పూర్తిస్థాయిలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు

(మొదటిపేజీ తరువాయి)

ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు– ప్రణాళికల గురించి వివిధ శాఖల ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్ ప్లాన్ చట్టాన్ని తీసుకొచ్చిన స్ఫూర్తిని కొనసాగించే విధంగా అధికారుల పని విధానం ఉండాలని దశ దిశా నిర్దేశం చేశారు. అన్ని శాఖల్లో ఉన్న అధికారులు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అర్థం చేసుకొని చట్టం ప్రకారం వారి నిధులను వారికే ఖర్చు పెట్టాలని సూచించారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని సీరియస్ గా అమలు చేయడానికి ఉన్నత అధికారులు సాధ్య సాధ్యాలను దృష్టిలో పెట్టుకొని మేధోమధనం చేసి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం యొక్క ప్రధాన ఉద్దేశాన్ని అమలు చేసి దళిత గిరిజన జీవితాల్లో మార్పు తీసుకువస్తేనే ఆ చట్టానికి అర్థం, పరమార్థం ఉంటుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడానికి సబ్ ప్లాన్ చట్టాన్ని ఎంత సీరియస్ గా అమలు చేయాలో ఉన్నత అధికారులు మనసుపెట్టి ఆలోచన చేయాలన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయడానికి యాక్షన్ ప్లాన్ తయారు చేసిన తర్వాత అన్ని శాఖల అధికారులకు నిధుల కేటాయింపు, ఖర్చు పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడిరచారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కేటాయించే విషయంలో అధికారులు విద్యాభివృద్ధికి ప్రత్యేక దృష్టి కేటాయించాలని తర్వాత కమ్యూనిటీ హాల్స్ అంతర్గత రహదారులు, డ్రైనేజీ నిర్మాణాల కోసం ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఎస్సీ ఎస్టీల భూములను అభివృద్ధి చేయడానికి ఇందిరా జల ప్రభ పథకం అమలు కోసం అధికారులు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు. మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు దళిత, గిరిజనుల వ్యవసాయం కోసం కావలసిన నీటి వనరులను సమకూర్చడానికి బోర్లు వేయించాలని, భూగర్భ జలాలు పెరగడానికి చెక్ డ్యాముల నిర్మాణం చేయాలని చెప్పారు. పోడు సాగు చేసుకునే ఆదివాసి రైతులకు ఆదాయం వచ్చే విధంగా , అడవిని కాపాడుకునే విధంగా ఫామ్ ఆయిల్, పండ్ల తోటల పెంపకం, అంతర్గత పంటల సాగుకు డిజ్కెన్ చేయాలని సూచించారు. అడవి ? ఆదాయం రెండు ఉండే విధంగా కొత్త పథకాలను తీసుకురావాలని సూచించారు. స్థానికులు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల కేటాయింపు, నిధుల ఖర్చు గురించి అధికారులను అడిగి ఆరా తీశారు. గతం మాదిరిగా కాకుండా ప్రజా ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా 24 శాతం నిధులు ఎస్సీ ఎస్టీల అభ్యున్నతి కోసం ఖర్చు పెట్టడానికి అధికారులు కచ్చితంగా దృష్టి సారించాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించిన తర్వాత ప్రతినెల సబ్ ప్లాన్ చట్టం అమలు, నిధుల వ్యయంపై శాఖల వారీగా సవిరీక్ష సమావేశం నిర్వహించి ఆర్థిక శాఖ నుంచి పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానీయా, ఎనర్జీ సెక్రెటరీ రోనాల్డ్ రోస్, సోషల్ వెల్ఫేర్ కమిషనర్ శ్రీదేవి, ట్రైబల్ వెల్ఫేర్ సెక్రెటరీ శరత్, హౌసింగ్ కార్పొరేషన్ గౌతమ్, అధికారులు పాల్గొన్నారు.

# హర్యానా మాజీ సీఎం హుడాకు షాక్

**మనీలాండరింగ్ కేసులో ఈడీ చర్యలు**
**రూ.834 కోట్ల విలువైన ఆస్తుల అటాచ్**


**న్యూఢిల్లీ:** హర్యానా మాజీ ముఖ్యమంత్రి భూ పేంద్ర సింగ్ హుడా కేసు విషయంలో ఈడీ కీలక చర్యలు తీసుకుంది. హుడా, ఎమ్మార్, ఇతర నిందితులపై మనీ లాండరింగ్ కేసులో రూ.834 కోట్ల విలువైన ఆస్తులను దర్యాప్తు సంస్థ అటాచ్ చేసింది. ఈ ఆస్తులు గురుగ్రామ్, ఢిల్లీలోని 20 గ్రామాలలో ఉన్నాయి. చౌక ధరలకు భూమిని లాక్కున్నారనే ఆరోపణలున్నాయి. దీంతో ప్రజలకే కాకుండా ప్రభుత్వానికి కూడా నష్టం వాటిల్లిందని అంటున్నారు. సీబీఐ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఈ ఎఫ్ఐఆర్‌లో అప్పటి హర్యానా ముఖ్యమంత్రి భూపేంద్ర సింగ్ హుడా, అప్పటి డీటీసీపీ డ్కెరెక్టర్ త్రిలోక్ చంద్ గుప్తా, ఎంఎస్ ఎమ్మార్ ఎంజీఎఫ్ ల్యాండ్ లిమిటెడ్, 14 ఇతర వలసదారుల కంపెనీలపై చర్యలు తీసుకున్నారు. ఎమ్మార్ ఇండియా లిమిటెడ్ కి చెందిన రూ. 501.13 కోట్లు, డెవలప్‌మెంట్స్ లిమిటెడ్‌కు చెందిన రూ. 332.69 కోట్ల విలువైన 401.65479 ఎకరాల్లో విస్తరించి ఉన్న స్థిరాస్తులను ఇఅ అటాచ్ చేసింది. ఈ ఆస్తులు హర్యానా, ఢిల్లీలోని 20 గ్రామాల్లో ఉన్నాయి. ఎమ్మార్ ఇండియా లిమిటెడ్, డెవలప్‌మెంట్స్ లిమిటెడ్ రెండూ కూడా గురుగ్రామ్‌లోని సెక్టార్–65, 66లోని రెసిడెన్షియల్ కాలనీల కోసం మంజూరు చేసిన ల్కెసెన్స్‌లకు సంబంధించి మనీ లాండరింగ్ కోసం దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు వేర్వేరు భూ యజమానులు, సాధారణ ప్రజలు హుడాతో మోసానికి సంబంధించినది. ఇందులో భూసేకరణ చట్టం 1894లోని సెక్షన్ 4 ప్రకారం, ఆ తర్వాత చట్టంలోని సెక్షన్ 6 ప్రకారం భూసేకరణ కోసం నోటిఫికేషన్ జారీ చేయబడిరది. దీంతో భూ యజమానులు తమ భూములను తక్కువ ధరలకు ఈ వలస కంపెనీలకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిరది. 2009లో హర్యానా ప్రభుత్వం గురుగ్రామ్‌లోని సెక్టార్‌లు 58 నుంచి 63, సెక్టార్‌లు 65 నుంచి 67 వరకు ఉన్న 1417.07 ఎకరాల భూమిపై 1894 భూసేకరణ చట్టంలోని సెక్షన్ 4 కింద నోటిఫికేషన్ జారీ చేసింది.

# మమతా బెనర్జీ నివాసంపై దాడికి కుట్ర

**ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు**

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నివాసంపై దాడికి కుట్ర పన్నారన్న ఆరోపణల నేపథ్యంలో అయిదుగురు వ్యక్తులను కోల్‌కతా పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. వుయ్ వాంట్ జస్టిస్ పేరుతో వాట్సప్ గ్రూప్ రూపొందించినట్లు వీరిపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో వాట్సప్ గ్రూప్‌ను క్రియేట్ చేసిన వ్యక్తి, అడ్మిన్‌తోపాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఇక మనం నాబన్నాకు వెళ్లనవసరం లేదు, ఒక పని చేయండి. అందరం కలిసి సీఎం మమతా బెనర్జి నివసించే కాళీఘాట్‌కు వెళ్లి విధ్వంసం చేద్దాం. దాంతో సీఎం మమతా బెనర్జీ స్వయంగా తన పదవికి రాజీనామా చేస్తారంటూ వాట్సప్ గ్రూప్‌ల్లో ఓ గొంతు వైరల్ అయింది. అలాగే కాళీఘాట్‌ను ఎంత కాలం పోలీసులు భద్రత కల్పిస్తారు. గంటా? రెండు గంటలు? లేదా మూడు గంటలు?. అయినా కాళీఘాట్‌కు ఎంత మంది భద్రత కల్పిస్తారు. 20 లేదా 30 మంది. తాము కాళీఘాట్‌కు వెళ్తున్నాం.. వీరీరు రండి అంటూ పోలీసులకు సవాల్ విసురుతూ వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని శుభం సేన్ శర్మగా గుర్తించారు. అతడిని సైతం పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో మొత్తం అయిదుగురిని ఇప్పటి వరకు అరెస్ట్ చేశారు. ఇక పశ్చిమ బెంగ చాత్ర సమాజ్ పేరిట కొత్త సంస్థను ఏర్పాటు చేసిన ప్రబిర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కోల్‌కతాలో ట్రైయినీ వైద్యురాలి హత్యాచారం కేసులో సీఎం పదవికి మమతా బెనర్జీ రాజీనామా చేయాలంటూ.. నాబన్నా అభిజన్ పేరుతో మంగళవారం పశ్చిమ బెంగ చాత్ర సమాజ్ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ ర్యాలీని నిరోధించేందుకు కోల్‌కతా పోలీసులు చర్యలు చేపట్టారు. దీంతో పోలీసులు, ర్యాలీలో పాల్గొన్న వారి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దాంతో పలువురు గాయపడ్డారు. అందుకు సంబంధించిన 200 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంపై బీజేపీ నిరసన వ్యక్తం చేసింది. బుధవారం 12 గంటల పాటు బంద్‌కు బీజేపీ పిలుపునిచ్చింది. ఈ బంద్ జరుగుతున్న వేళ.. పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి. ఆగస్ట్ 9వ తేదీ తెల్లవారుజామున కోల్‌కతాలోని ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యు యేషన్ ట్రైయినీ వైద్యురాలిపై హత్యాచారం జరిగింది. ఈ ఘటన చోటు చేసుకున్న నాటి నుంచి నేటి వరకు మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరపై సర్వత్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఈ కేసు దర్యాప్తులో కోల్‌కతా హైకోర్టు జోక్యం చేసుకుంది. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని పోలీసులను ఆదేశించింది. ఇప్పటికే ఈ కేసులో నిందితుడు సంజయ్ రాయి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌తోపాటు మరో నలుగురికి పాలీగ్రాఫ్ పరీక్షను నిర్వహించాలని కోర్టు ఆదేశించింది.

# తెలంగాణలో ఐదురోజులు భారీ వర్షాలు



**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరశాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో పలు జిల్లాలకు ఆరెంజ్, మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. తూర్పు మధ్య బంగాళాఖాతం, ఉత్తర బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోవిరీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని.. పైకి వెళ్లేకొలది దక్షిణం వైపు వంగి ఉందని వాతావరణశాఖ తెలిపింది. దీని ప్రభావంతో ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. ఈ అల్పపీడనం రెండురోజులు పశ్చిమ, వాయువ్యం దిశగా ప్రయాణిస్తూ దక్షిణ ఒడిశా, ఉత్తరాంధ్ర తీర ప్రాంతాలకు చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ క్రమంలో తెలంగాణలో ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. గురువారం ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు ఖమ్మం, కొత్తగూడెం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని పేర్కొంది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జగిత్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది. నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని చెప్పింది. ఇక శనివారం భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# నేతన్నకు చేయూత పథకానికి 90కోట్లు విడుదల

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి**

**హైదరాబాద్, ప్రజానావ:** చేనేత కార్మికులలో పొదుపు భద్రతా భావాన్ని పెంపొందించుటకు ప్రవేశపెట్టిన నేతన్నకు చేయూత పథకానికి సంబంధించి గత ప్రభుత్వం బకాయి పెట్టిన నిధులతో పాటు ఎలాంటి బకాయిలు లేకుండా ముఖ్యమంత్రి చొరవతో ఏకమొత్తంగా రూ.90 కోట్లను నేతన్నకు చేయూత కింద విడుదల చేయడం జరిగిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడిరచారు. మంత్రి గురువారం నాడు ఒక ప్రకటనలో నేతన్నల చేయూత నిధుల వివరాలను వెల్లడిరచారు. ఈ పథకం సెప్టెంబర్ 2021 నాడు మొదల్కె ఆగస్టు 2024 న ముగియనుందని, ఈ నిధుల విడుదల ద్వారా 36,133 మంది చేనేత కార్మికులు లబ్దిపొందుతారని తెలిపారు. ఈ పథకంలో చేనేత కార్మికులు ,అనుబంధ కార్మికులు తమ నెలసరి వేతనంలో 8 శాతం వాటా జమచేసిన్లట్కెతే ప్రభుత్వం తమ వాటాగా 16 శాతంను పొదుపుఖాతాలో జమచేయడం జరుగుతుందని, ఈ మొత్తాలను వడ్డీతో సహా 3 సంవత్సరాల గడువు పూర్తికాగానే చెల్లించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. దీనివలన ఒక్కొక్క చేనేత కార్మికుల 3 సంవత్సరాల గడువు కాలం పూర్తికాగానే వడ్డీతో సహా సుమారుగా రూ. 60,000 నుండి 1,29,000 వరకు లబ్దిపొందనున్నారని మంత్రి తెలపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పథకం ముగిసే సమయానికి ముందే ఎలాంటి బకాయిలు లేకుండా నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు.

# గురుకులాల్లో నిర్లక్ష్యం తాండవిస్తోంది

## ఎక్స్ వేదికగా మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు



**హైదరాబాద్, ప్రజానావ:** కేసీఆర్ హయాంలో వెలుగొందిన గురుకులాలు మీ నిర్లక్ష్యం వల్ల మసకబారుతున్నాయని ఎక్స్ వేదికగా హరీష్ రావు ఫైర్ అయ్యారు. మీ పాలన ఎలా ఉందో చెప్పడానికి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న గురుకులాలే నిదర్శనమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఇకనైనా మొద్దునిద్రను వీడి గురుకులాల్లో విద్య, భోజనం, వసతుల కల్పణపై తక్షణమే చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. ప్రతిపక్షాలపై నోరు పారేసుకోవడం మానేసి ఇప్పటికైనా పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు. గురుకుల విద్యార్థులు ఎలుకలు కరిచి దవాఖానల పాలవుతుంటే ఏం చేస్తున్నా వంటూ ప్రశ్నించారు. గత 8 నెలల్లో 500 మందికిపైగా గురుకుల విద్యార్థులు ఆసుపత్రుల పాలైతే, 36 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారన్నారు. గురుకులాల అధ్వాన్న పరిస్థితికి, విద్యార్థుల మరణాలకు విద్యాశాఖ మంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డే బాధ్యుడని చెప్పారు. 'మొన్న మెదక్ జిల్లాలోని రామాయంపేట గురుకుల పాఠశాలలో 12మంది విద్యార్థుల మీద ఎలుకల దాడి. నిన్న నల్లగొండ జిల్లాలోని కొండభీమనపల్లి గురుకుల విద్యార్థులు ఎలుకలు కరిచి ఆసుపత్రుల పాలవుతుంటే ఏం చేస్తున్నావ్.?, పాముకాటుకు గురై విద్యార్థులు ప్రాణాలు కోల్పోతుంటే ఏం చేస్తున్నావ్.? కలుషిత ఆహారం తిని ఆసుపత్రుల పాలవుతుంటే ఏం చేస్తున్నావ్?. గత 8 నెలల కాలంలో 500 మంది పైగా గురుకుల విద్యార్థులు ఆసుపత్రుల పాలైతే, 36 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. గురుకులాల అధ్వాన్న పరిస్థితికి, విద్యార్థుల మరణాలకు విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న నువ్వే బాధ్యుడివి. మీ పాలన ఎట్లుందో చెప్పడానికి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న గురుకులాలే నిదర్శనం. కేసీఆర్ ప్రభుత్వంలో వెలుగొందిన గురుకులాలు మీ నిర్లక్ష్యం కారణంగా మసకబారుతున్నాయి. ప్రతిపక్షాల మీద నోరు పారేసుకోవడం మానేసి ఇప్పటికైనా పాలన మీద దృష్టి పెట్టు. మొద్దు నిద్రను వీడి గురుకులాల్లో విద్య, భోజనం, వసతులు కల్పించేందుకు తక్షణం చర్యలు చేపట్టు.' అంటూ ట్వీట్ చేశారు.

# రుణమాఫీ వాపస్ పేరుతో కొత్త డ్రామా

## ఎక్స్ వేదిగా మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్



**హైదరాబాద్, ప్రజానావ:** కేసీఆర్ రైతును రాజును చేస్తే.. మీరు అనుమానిస్తూ వేధిస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతో కొత్త డ్రామాకు తెరతీశారని, ఇచ్చేది పక్కన బెట్టి వాపస్ దృష్టి సారించారని విమర్శించారు. ఒక్క రుణమాఫీకి వంద కొర్రీలు పెడుతున్నారన్నారు. సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతో రైతులను అవమానిస్తున్న రేవంత్ సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్ అయ్యారు. సెల్ఫీ దిగి నేను రైతునని రైతు నిరూపించుకోవాలా అని ప్రశ్నించారు. ఆడలేక మద్దెలు అడ్డు అన్నట్టు రుణమాఫీ చెయ్యలేక రేవంత్ సర్కార్ నయా డ్రామా షురూ చేసిందన్నారు. మొన్న ఖమ్మంలో పింఛన్ వాపస్.. ఇప్పుడు రైతు రుణమాఫీలో వాపస్ ఆప్షన్ అంటూ ఎక్స్ వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. 'మాఫీకానీ రుణమాఫీ.. రైతులను అనుమానిస్తున్న రేవంత్ సర్కార్. సెల్ఫ్ డిక్లరేషన్ పేరుతొ కొత్త డ్రామా.. ఇచ్చేది పక్కన బెట్టి వాపస్‌పై దృష్టి. మొన్న ఖమ్మంలో ముసలవ్వ పింఛన్ వాపస్.. ఇప్పుడు రైతు రుణమాఫీలో వాపస్ ఆప్షన్. కేసీఆర్ రైతు రాజును రాజు చేస్తే.. మీరు అనుమానిస్తూ వేధిస్తున్నారు. ఇప్పటికే మాఫీపై మంత్రులు, ముఖ్యమంత్రి జూటా మాటలు అసత్య ప్రచారాలు. ఒక్క రుణమాఫీకి వంద కొర్రీలు.. సెల్ఫీ దిగి నేను రైతును అని రైతు నిరూపించుకోవాలా?. ఆడలేక మ్దదెలు అడ్డు అన్నట్టు రుణమాఫీ చెయ్యలేక రేవంత్ సర్కార్ నయా డ్రామా షురూ. వద్దురా నాయన కాంగ్రెస్ పాలన' అంటూ ట్వీట్ చేశారు.

# పాస్‌పోర్టులో సాంకేతిక సమస్య

## సెప్టెంబర్ 2 వరకు సేవల నిలిపివేత




**హైదరాబాద్, ప్రజానావ:** దేశ వ్యాప్తంగా గురువారం నుంచి సెప్టెంబర్ 2 వరకు పాస్‌పోర్టు సేవలకు అంతరాయం ఏర్పడనుంది. నిర్వహణ, సాంకేతిక కారణాలతో పాస్‌పోర్టు సేవలు నిలిచిపోతాయని ఆర్పీవో స్నేహజ తెలిపారు. అపాయింట్‌మెంట్లను రీషెడ్యూల్ చేసినట్లు ఆమె వెల్లడించారు. దరఖాస్తుదారులకు నేరుగా సంక్షిప్త సమాచా రం పంపామని వెల్లడించారు. సెప్టెంబర్ 2 నుంచి యథావిధిగా సేవలు అందుబాటు లోకి వస్తాయని ఆర్పీవో పేర్కొన్నారు.



# రేవంత్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం

**ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాలకు నోటీసులు**

**దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో పలు నిర్మాణాలకు అందచేత**

**సిఎం రేవంత్ సోదరుడి ఇంటికీ నోటీసుల అతికింపు**

**హైదరాబాద్, ప్రజానావ:** చెరువుల కబ్జాలపై రేవంత్ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో ఉన్న నిర్మాణాలకు నోటీసులు అందజేసింది. శేరిలింగంపల్లి మండల పరిధిలోని 5 చెరువుల పరిధిలోని ఎఫ్టీఎల్, బఫర్ జోన్‌లలో నిర్మాణాలకు నోటీసులు జారీ చేసింది. 5 చెరువుల పరిధిలో 204 నిర్మాణ యజమానులకు నోటీసులు జారీ చేసింది. దుర్గం చెరువు ఎఫ్టీఎల్ పరిధిలో నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ,కావూరి హిల్స్, అమర్ సొసైటీ వాసులకు 77 నోటీసులు అందజేసింది. పలు ఇళ్లకు నోటీసులను సైతం శేరిలింగంపల్లి రెవెన్యూ సిబ్బంది అంటించారు. నెల రోజుల గడువు ఇస్తూ ఎఫ్‌టీఎల్‌ను ఆక్రమించి కట్టిన నిర్మాణాలను స్వచ్ఛందంగా కూల్చివేయాలని నోటీసుల్లో అధికారులు స్పష్టం చేశారు. దుర్గం చెరువులో ఒక్కరోజే నాలుగు కాలనీల్లోని వందల ఇళ్లు, వాణిజ్య సముదాయాలకు రేవంత్ ప్రభుత్వం నోటీసులు జారీ చేసింది. వాల్టా చట్టంలోని సెక్షన్ 23(1) కింద నోటీసులు జారీ చేయడం జరిగింది. యజమానులు కూల్చుకుంటే ఓకే.. లేని పక్షంలో తామే కూల్చివేతలు చేపట్టాల్సి ఉంటుందని నోటీసుల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్.. ఎన్ కన్వెన్షన్ కూల్చివేత తర్వాత పెద్దగా బయటకు వచ్చింది లేదు. కార్యాలయంలోనే ఉంటూ అధికారులతో సమావేశాల మీద సమావేశాలు నిర్వహిస్తున్నట్టుగా వార్తలొచ్చాయి. అందరూ అనుకున్నట్టే జరిగింది. మరో బాంబ్ పేల్చేందుకు కాస్త సమయం తీసుకుంటున్నారని అంతా భావించారు. చివరకు అదే జరిగింది. మొత్తానికి హైడ్రా పెద్ద బాంబే పేల్చింది. చెరువుల పరిధిలో 204 నిర్మాణ యజమానులకు నోటీసులు జారీ చేయడమే కాకుండా 'మీరు కూల్చేస్తారా? లేదంటే మమ్మల్ని కూల్చేయమంటారా?' అంటూ అల్టిమేటమ్ జారీ చేశారు. చెరువుల కబ్జాలపై సీరియస్‌గా ఉన్న రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయాలకు ఏమాత్రం వెనుకాడటం లేదు. స్వయానా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఉంటున్న ఇంటికి నోటీసులను అంటించి షాక్ ఇచ్చారు. తప్పు చేస్తే సోదరుడైనా వదిలేది లేదని రేవంత్ తేల్చి చెప్పారు. మాదాపూర్ అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో తిరుపతి రెడ్డి ఉంటున్న అదె ఇల్లు, కార్యాలయం దుర్గంచెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు రెవెన్యూ అధికారులు ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. మొత్తానికి రేవంత్ సర్కార్ ఎవ్వరినీ వదిలేలా కనిపించడం లేదు. ఈ క్రమంలో సీఎం రేవంత్ సోదరుడు తిరుపతిరెడ్డి ఇంటికి 'హైడ్రా' అధికారులు నోటీసులు అంటించారు. మాదాపూర్‌లోని అమర్ కో-ఆపరేటివ్ సొసైటీలో ఆయన నివాసముంటున్నారు. ఆ ఇల్లు ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో నోటీసులు అంటించారు. మరో వైపు దుర్గం చెరువును ఆనుకుని ఉన్న కావూరి హిల్స్, నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, అమర్ సొసైటీ వాసులకు కూడా నోటీసులు జారీ చేశారు. నెలలోపు అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని నోటీసుల్లో హైడ్రా అధికారులు పేర్కొన్నారు. హైడ్రా నోటీసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి స్పందించారు. తన ఇల్లు ఐఎఫ్‌టిఎల్ పరిధిలో ఉంటే కూల్చేయండని ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. '2015లో మాదాపూర్ లోని అమర్‌సొసైటీలో ఇల్లు కొన్నాను.. కొనుగోలు సమయంలో చెరువు పరిధిలో ఉందనే సమాచారం లేదు. అలావుంటే ఎలాంటి చర్యలు తీసుకున్నా అభ్యంతరం లేదు' అని తెలిపారు. కాగా.. దుర్గం చెరువును ఆనుకుని ఉన్న కావూరి హిల్స్, నెక్టర్స్ కాలనీ, డాక్టర్స్ కాలనీ, అమర్ సొసైటీ వాసులకు కూడా అధికారులు నోటీసులు జారీ చేశారు. నెలలోగా అక్రమ కట్టడాలు కూల్చేయాలని స్పష్టం చేశారు. హైదరాబాద్ లోని నాలాలు, చెరువులను కబ్జాల నుంచి కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా కమిషన్ ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే నగరంలో నాలాలను కబ్జా చేసి కట్టిన పలు కట్టడాలను అధికారులు కూల్చేసిన సంగతి తెలిసిందే.



# సాగర్‌కు కొనసాగుతున్న వరద

**18 గేట్లు ఎత్తి నీటి విడుదల**

**నాగార్జునసాగర్, ప్రజానావ:** నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు మరోసారి జల ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో అధికారులు 18 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. బుధవారం రాత్రికి సాగర్ వద్ద ఇన్ ఎ÷-లో, అవుట్ ఎ÷-లో 1,94,758 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 590 అడుగులుగానే ఉంది. జలాశయ పూర్తి స్థాయి, ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్ట్ వద్ద విద్యుత్ కాంతులతో జల ప్రవాహం కనువిందు చేస్తోంది. మరోవైపు, శ్రీశైలం జలాశయంలోనూ వరద కొనసాగుతోంది. అధికారులు 6 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇన్ ఫ్లో 3,11,953 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 1,81,008 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి, ప్రస్తుత నీటి మట్టం 885 అడుగులుగా ఉంది. పూర్తి స్థాయి, ప్రస్తుత నీటి నిల్వ 215.8070 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్ట్ వద్ద జలకళతో కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. విద్యుత్ ఉత్పత్తి అనంతరం 68,807 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

## రౌడీ షీటర్స్, హిస్టరీ షీటర్లపై
# నిరంతర పర్యవేక్షణ

- ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**వేములవాడ, ప్రజానావ:** వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిద రకాల నేరాలలో నిందితులు గా ఉండి రౌడీ షీట్లు,హిస్టరీ షీట్లు ఉన్న వారికి వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఎస్పీ అఖిల్ మహాజన్ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ . ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వివిధ నేరాల్లో నిందితులుగా ఉండి షీట్లు తెరువబడిన నేరచరితులు విధిగా పోలీసు వారు తెలిపిన సమయాల్లో పోలీస్ స్టేషన్ హాజరు కావాలని లేని పక్షంలో వారిని బైండోవర్ చేయడం జరుగుతుందని అన్నారు. రౌడీ,హిస్టరీ షీట్స్ ఉన్నవారిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని, ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నేరాలకు దూరంగా ఉండటం తో పాటు సత్ప్రవర్తనతో మెదులుతున్న వారిని గుర్తించి వారిపై ఉన్న షీట్స్ ను తొలగించడం జరుగుతుందని తెలిపారు.

జిల్లాలో గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని, గంజాయి అరికట్టేందుకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని, జిల్లాలో గంజాయి పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన కిట్లు అందుబా టులో ఉన్నాయని, డ్రంక్ డ్రైవ్ తరహాలో గంజాయి కిట్లతో తనిఖీలు చేస్తున్నామని, గం జాయి పాజిటివ్ వచ్చిన వారి నుంచి సరఫరా దారులను పట్టుకుంటున్నామని తెలిపారు. ఎస్పీ వెంట ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి,సి.ఐ లు వీరప్రసా ద్, శ్రీనివాస్, ఎస్.ఐ లు మారుతి,పృథ్వీందర్ గౌడ్,అంజయ్య, సిబ్బంది ఉన్నారు.

## గుడ్ టచ్ బ్యాడ్ టచ్, పాక్సో యాక్ట్లపై
# అవగాహన కలిగి ఉండాలి

- జిల్లాలో ఇప్పటి వరకు 65 పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు
- వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి




**వేములవాడ, ప్రజానావ :** జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు "పొక్సో పై చైతన్యం" అవగాహన కార్యక్రమంలో భాగం గా వేములవాడ పట్టణ పరిధిలోని నంపెల్లి వద్ద గల నిర్మలా ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ,ఫోక్సో చట్టం గురించి,పోక్సో చట్టం ప్రకారం అమలులో ఉన్న శిక్షల గురించి,సోషల్ మీడియా,సైబర్ క్రైమ్‌ల వలన కలుగు అనర్థాలపై అవగాహన కల్పించా రు. ఈ సందర్భంగా ఏఎస్పీ గారు మాట్లాడుతూ.. జిల్లా పోలీస్ శాఖ విద్యార్థినుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని,విద్యార్థులు జీవితంలో చక్కటి లక్ష్యాలను ఎన్నుకుని సరైన మార్గంలో శ్రమిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోలే తప్ప అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నరు. విద్యార్థిని విద్యార్థులకు పొక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ లపై అవగాహన ఉండాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గారు "పొక్సో పై చైతన్యం" పేరుతో జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలలో ,కలశాలలో అవగాహన కార్యక్ర మాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, జిల్లాలో ఈ రోజు వరకు 65 పాఠశాలలు, కళాశాలలో పొక్సో యాక్ట్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమాలు ఏ ర్పాటు చేసి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. మైనర్ బాలికలు, చిన్నారుల పట్ల నేరాలకు పాల్పడే వారి కి పోక్సో చట్టం ప్రకారం జీవిత ఖైదు వంటి కఠిన శిక్షలు పడే అవకాశం ఉందని,తద్వారా తమ విలువైన జీవితం అంతా జైల్లోనే మగ్గిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. చిన్నారులు తమకు ఇంట్లో,పాఠశాలలో,వీధుల్లో పొరుగు వారితో ఎదురయ్యే రకరకాల వేధింపులు, అసభ్య ప్రవర్త న, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ ల గురించి నిర్భయంగా తమ తల్లిదండ్రులకు తెలియజేయాలని,తల్లిదండ్రులు కూడా తమ పిల్లలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాల అయి నా ఫేస్బుక్, వాట్సప్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిని విని యోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడి యోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. విద్యార్థినిలు మహిళలు మౌనం విడి ముందుకు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని, నిర్భ యంగా ముందుకు వచ్చి మీ సమస్యలను చెప్పుకు న్నాప్పుడే మరింత భద్రత కల్పించగలువుతామని, మహిళలు, విద్యార్థినిలు జిల్లా షీ టీమ్ నెంబర్ 871265 6425 కు పిర్యాదు చేసినచో వారి మీద చట్టపరమైన చర్యాలు తీసుకోవడం జరుగుతుంది అని అన్నారు. పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతా యని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి పి లక్ష్మీరాజాం,షీ టీం ఏ. ఏ. ఎస్.ఐ ప్రమీల, షీ టీం సిబ్బంది రమాదేవి, ప్రియాంక,మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ రోజా ఐసిపిఎస్ సిబ్బంది సఖి సిబ్బంది,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## యువకుడి ఆత్మహత్య



**వేములవాడ రూరల్, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం హన్మజీ పేట గ్రామంలో యువకుడు ఉరేసుకొని ఆత్మహ త్య చేసుకున్న ఘటన గ్రామంలో విషాదం నింపింది. వివరాల్లోకి వెళ్తే.. గ్రామానికి చెందిన వికృతి శేఖర్, లక్ష్మి దంపతుల కుమారుడు వికృతి నవీన్ (27) ఇంట్లో ఉరేసుకొని బలవన్మ రణానికి పాల్పడ్డాడు. ఒక్కగానొక్క కొడుకు ఇలా మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుము న్నీరవుతున్నారు. కొద్ది రోజులుగా ఇంట్లో నవీన్ కు పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. ఈ క్రమం లో కుమారుడు ఉరేసుకొని చనిపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## త్వరలో మారసం పురస్కారాలు





స్వాతంత్రనంతర తెలంగాణ తొలి తరం కథా రచయిత గూడూరి సీతారాం స్మృత్యర్థం మానేరు రచయితల సంఘం గూడూరి సీతారాం కథ పురస్కారం స్థాపించి ప్రధానం చేస్తున్న విషయం మీకు తెలిసిందే. గూడూరి సీతారాం కుటుంబ సభ్యుల సహకారంతో ప్రధానం చేస్తున్న ఈ పురస్కారం 2022లో తొలిసారిగా కథకుడు జర్నలిస్టు పూడూరి రాజిరెడ్డికి ప్రదానం చేశారు. రెండో పురస్కారాన్ని బంజారాల బతుకు చిత్రాలను కథలుగా అందించిన ఆచార్య సూర్య ధనుంజయ్ మిర్యాలగూడ మరియు అట్టడుగు వర్గాల వేతలను చిత్రించిన కథకుడు పిన్నంశెట్టి కిషన్ వేములవాడలకు ప్రధానం చేయాలని కమిటీ ఎంపిక చేసింది. త్వరలో సిరిసిల్లలో జరిగే ప్రత్యేక సభలో పురస్కారం కింద రూ.10వేల నగదు, ప్రశంసా పత్రం అందిస్తామన్నారు.

**ఆచార్య సూర్య ధనుంజయ్ లిఘోళి" బంజారా కథలు**

పిన్నంశెట్టి కిషన్" మా లేంబాళ వాటి కథలు" సంపుటాలను కమిటీ ఎంపిక చేసింది. త్వరలో పురస్కార ప్రదానం కార్యక్రమం ఉంటుందని ఎలగొండ రవి, కార్య నిర్వాహక అధ్యక్షులు టీవీ నారాయణ అధ్యక్షులు, ఆడెపు లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి తెలియజేశారు.




## ఘనంగా తెలుగు భాష దినోత్సవం

**చందుర్తి, ప్రజానావ:** మండలంలోని అసిరెడ్డి పల్లె పాఠశాలలో గిడుగు వెంకట రామ్మూర్తి జయం తి సందర్భంగా తెలుగు భాష దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల కు తెలుగు భాష గొప్పతనాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని అమ్మలాంటి మాతృభాషను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

విలేకరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న ప్రజానావ తెలుగు దినపత్రికలో
పని చేయుటకు జర్నలిస్టులకు ఆహ్వానం.. జర్నలిస్టుగా రాణించాలనే తపన..
వార్తా సేకరణలో నేర్పరితనం ఉన్న వారికి సదావకాశం..

రాజన్న సిరిసిల్ల జిల్లాలో
ఈ కింది మండలాలకు విలేకరులు కావలెను

1. సిరిసిల్ల ఆర్‌సి ఇన్‌చార్జి
2. సిరిసిల్ల టౌన్/రూరల్
3. వేములవాడ ఆర్‌సి ఇన్‌చార్జి
4. వేములవాడ టౌన్
5. వేములవాడ రూరల్
6. తంగళపల్లి
7. ఎల్లారెడ్డిపేట
8. ముస్తాబాద్
9. వీర్నపల్లి
10. గంభీరావుపేట
11. ఇల్లంతకుంట
12. కోనరావుపేట
13. రుద్రంగి
14. బోయినపల్లి

9676667020, 8688523585



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఆరుద్ర నక్షత్రం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనాలు జరిగాయి. అలాగే శ్రావణమాసం ఏకాదశి రోజున రాజరాజేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చనను ఆలయ అర్చకులు వేదమంత్రాలతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం రోజున స్వామివారిని భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో అభిషేకాలను రద్దు చేశారు.

**– వేములవాడ, ప్రజానావ**

# కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తికి రిమాండ్

**వేములవాడ, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన వోటకరి భూమేష్ అనే వ్యక్తి వేములవాడ పట్టణం గాంధీ నగర్ లో ఉంటున్న సాంధారికారి వీణ దరిష్ జగిత్యాల జిల్లా కేంద్రంలోని మొచి వాడాలో ఉన్న సంధారికరి వీణ యొక్క అత్తగారి పెరు మీద ఉన్న ఇల్లు అమ్మడానికి ప్రయత్నిస్తున్నపుడు వొటారికారి భూమేష్ అనే వ్యకి వీణ కు మాయమాటలు చెప్పి అతని మామా పేరున ఆ ఇంటిని రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. తరువాత ఆ ఇంటిని వేరే వ్యక్తికి రూ.45 లక్షలకు అమ్మివేసాడు. సాంధారికారి వీణ కి కాని ఆ ఇల్లు స్వంతదారులకి గాని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకి గురించి చేశాడు. వీణ కుటుంబ సభ్యులు చాలా సార్లు భూమేష్ ని అడగ్గా 20 లక్షలు ఇచ్చాడు. మిగతావి ఇవ్వాలంటే 2 లక్షలు ఇవ్వాలని ఇస్తే మిగితా డబ్బులు ఇస్తా అని డిమాండ్ చేస్తే వారు ఇచ్చారు. కాని మరల 3 లక్షలు ఇవ్వాలని లేకుంటే తమ కుటుంబ సభ్యులను చంపుతానని బెదిరించాగా వీణ పిర్యాదు మేరకు వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి వోటకరి భూమేష్ ఈ రోజు అరెస్ట్ చేసి రి మాండ్‌కి తరలించడం జరిగిందని ఏఎస్పీ గారు తెలిపారు. వోటకరి భూమేష్ చేతిలో మోసపోయిన బాధితులు కరీంనగర్, సిరిసిల్ల, వేములవాడ పరిధిలో ఉన్నారని వారి నేరుగా మీ సబంధిత పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేస్తే వోటకరి భూమేష్ పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏఎస్పీ తెలిపారు.

# చీటింగ్‌కి పాల్పడిన వ్యక్తికి రిమాండ్

**ప్రజానావ, సిరిసిల్ల:** ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని డబ్బులు వసూలు చేసి చీటింగ్ కు పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. సిరిసిల్ల పట్టణం పెద్దూరు గ్రామానికి చెందిన తుమ్మ విజయ్ కుమార్ అనే వ్యక్తి సిరిసిల్లలోని సాయినగర్ కు చెందిన బుట్టం పద్మ అనే మహిళ కుటుంబ సభ్యులకు చెందిన భూమిలో బోరు వేసుకునేందుకు అనుమతి ఇప్పిస్తానని నమ్మబలికి డబ్బులు వసూలు చేశాడు. అనుమతి ఇప్పించకపోగా, డబ్బులు ఇవ్వమని అడిగినందుకు అట్రాసిటీ కేసు పెడతామని బెదిరింపులకు పాల్పడినందుకు తుమ్మ విజయ్ పై పద్మ సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి బుధవారం సాయంత్రం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించడం జరిగిందని సిఐ పేర్కొన్నారు. విజయ్ కి సంబంధించిన బాధితులు ఎవరైనా ఉంటే సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని ఆయన సూచించారు.



ఖైరతాబాద్ నియోజకవర్గంలోని ఉదయ్ నగర్ బంజారాహిల్స్ కు చెందిన చెన్నయ్యకు గ్యాస్ట్రో సమస్యతో ఏషియన్ ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ (సోమాజిగూడ ) లో సర్జరీ జరిగింది. వీరికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.50వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఖైరతాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పీ. విజయ రెడ్డి వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆమె వెంట ధనరాజ్ రాథోడ్, భీమ్ రావు, కరామత్ తదితరులున్నారు.

**– వేములవాడ, ప్రజానావ**

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**ఖైరతాబాద్, ప్రజానావ:** జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్ నగర్ లో పర్యటించిన జూబ్లీహిల్స్ డివిజన్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో విడుదలైన రూ.20 లక్షల నిధులతో కార్పొరేటర్ వినాయక నగర్ లో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, త్వరలో వినాయక చవితి వస్తుండడంతో స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలోపు పనులను పూర్తిచేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఏఈ వెంకటేష్, వర్క్ ఇన్‌స్పెక్టర్ జయ చంద్ర, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రమేశ్,దయానంద్, శెట్టి, మనోహర్, సూరి పాల్గొన్నారు.

# హైడ్రాకు ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్ విరాళం

## కమిషనర్ రంగనాథ్‌కు రూ.25లక్షల చెక్కు అందజేత



**ఖైరతాబాద్, ప్రజానావ:** నగరంలో చెరువులు, కుంటలను ఆక్రమించి అక్రమ కట్టడాలకు తెర లేపిన అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెట్టిస్తోంది హైడ్రా. ఏ వైపు నుంచి వచ్చి ఏ కట్టడం కూల్చివేస్తుందోనని భయపడిపోతున్నారు కొందరు. అక్రమ కట్టడాలను కూల్చివేస్తున్న హైడ్రాకు మద్ధతుగా ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ నిధులు అందజేశారు. ఎంపీ లాడ్స్ నిధుల నుంచి రూ. 25 లక్షలు హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎంపీ అనిల్ కుమార్.. హైడ్రా పనితీరు బాగుందని, హైడ్రా మరింత చురుకుగా పని చేయాలని ఆకాంక్షించారు. హైదరాబాద్ నగరంలోని చెరువులను కాపాడేందుకే సీఎం రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేశారని ఎంపీ పేర్కొన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్.. హైదరాబాద్ మహానగరంగా తీర్చిదిద్దుతామన్నారని, కానీ అందుకు విరుద్ధంగా చేశారని విమర్శించారు. కేసీఆర్ పాలనలో హైదరాబాద్‌లోని చెరువులన్నీ కబ్జాకు గురయ్యాయన్నారు. కనీసం ఒక్క చెరువును కూడా కాపాడలేకపోయారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి భవిష్యత్ తరాల గురించి ఆలోచించి.. హైదరాబాద్ సస్య శ్యామలంగా ఉండాలని కీలక నిర్ణయం తీసుకున్నారన్నారు. రాజకీయాల కోసం హైడ్రా అని కొందరు విమర్శలు చేస్తున్నారని.. ఇది హైదరాబాద్ అభివృద్ధి కోసం చేస్తున్నారని ఎంపీ స్పష్టం చేశారు.

### నీటి కొరత రావొద్దనే..

దేశంలోని అనేక నగరాల్లో నీటి కొరత ఏర్పడుతుందని.. అలాంటి ఇబ్బందులు హైదరాబాద్‌లో రావొద్దనే ప్రభుత్వం హైడ్రాను ఏర్పాటు చేసిందన్నారు ఎంపీ. పదేళ్ల క్రితం నగరంలో అనేక చెరువులు నిండు కుండ మాదిరిగా ఉండేవన్నారు. అక్రమ కట్టడాలు చేపట్టిన వారు ఎవరైనా హైడ్రా వదిలిపెట్టదని ఎంపీ అనిల్ కుమార్ వ్యాఖ్యానించారు. డ్రగ్స్ నివారణ విషయంలో కూడా సీఎం ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు.

హైడ్రాను ఇతర జిల్లాలలో కూడా అమలు చేయాలనే వినతులు ప్రభుత్వానికి అందుతున్నా యని.. జిల్లాలకు హైడ్రా విస్తరించాలని ఎంపీ అభిప్రాయ పడ్డారు. హైడ్రాకు పూర్తి మద్దతు ఇస్తున్నామన్నారు. కాంగ్రెస్ నాయకులు పల్లం రాజు సోదరుడు ఇంటికి కూడా కూల్చివేశామని ఎంపీ అనిల్ గుర్తు చేశారు.

# గుడుంబా స్థావరాలపై ఆకస్మిక దాడులు

- 27 లీటర్లు స్వాధీనం, 133 లీటర్ల జాగిరి నెలమట్టం
- 17 కేసుల్లో 19 మందిపై కేసులు నమోదు



**సిరిసిల్ల, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అక్రమ గుడుంబా తయారీ స్థావరాలపై గురువారం పోలీస్ అధికారులు, సిబ్బంది దాడులు నిర్వహించారు. ప్రత్యేక టీమ్ లుగా ఏర్పడి జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఏకకాలంలో దాడులు చేపట్టగా 133 లీటర్ల జాగిరి నేలమట్టం చేశారు. ఈ దాడుల్లో 27 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకొని 17 కేసులకు సంబంధించి 19 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. వీటికి సంబంధించిన వివరాలను ఎస్పీ అఖిల్ మహాజన్ వెల్లడించారు. డబ్బులు సంపాదించాలని దురుద్దేశంతో రహస్యంగా ఇండ్లు, పంట పొలాలు అటవీ ప్రాంతాల్లో కలుషిత నాటుసారా తయారు చేస్తూ విచ్చలవిడిగా చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పతున్నారన్నారు. వీరిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.




# షెటర్‌కు తాళం వేసి సీల్ చేసినా..!

- ఫుట్‌పాత్‌పైనే వ్యాపారం కొనసాగించిన వ్యాపారి
- ట్రాఫిక్‌తో ఇబ్బందులుపడ్డ ప్రజలు



**ఖైరతాబాద్, ప్రజానావ:** జూబ్లీహిల్స్ డివిజన్ శంకర్ విలాస్ చౌరస్తాలో ఉన్న వెంకటేశ్వర, శంకర్ విలాస్ హెూటళ్లు బరి తెగించాయి. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఈ హెూటళ్లను అధికారులు వచ్చి షెటర్లకు తాళం వేసి సీజ్ చేసినా రోడ్డుపైనే వ్యాపారం కొనసాగించడం గమనార్హం. వివరాల్లోకి వెళ్తే.. ఈ రెండు హెూటళ్లు తమ హెూటళ్లకు సంబంధించిన స్థలంలో కాకుండా ఫుట్‌పాత్‌పై ఫుడ్‌ట్రాక్ పెట్టి వ్యాపారం చేస్తున్నారు. దీంతో ప్రతిరోజూ అటువైపు వెళ్లాంటే విపరీతమైన జనం ఉండడంతో ప్రజలు ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొంటున్నారు. దీనిపై ఇప్పటికే చాలావరకు అధికారులకు ఫిర్యాదులు వెళ్లాయి. తాజాగా గురువారం జీహెచ్ఎంసీ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు వచ్చి నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఈ రెండు హెూటళ్ల షెటర్లను సీజ్‌చేశారు. దీంతో వ్యాపారులు, అధికారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో చేసేదిలేక అధికారులు తాళం వేసి అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే వ్యాపారులు మాత్రం అధికారులు అక్కడినుంచి అలా వెళ్లడంతో రోడ్డుపైనే వ్యాపారం చేయడం మొదలుపెట్టారు. దీంతో అక్కడున్న వారంతా షాక్‌కు గురయ్యారు. అధికారులు వచ్చి హెూటళ్లను సీజ్ చేసినా వెంకటేశ్వర హెూటల్ యాజమాన్యం మాత్రం నిర్భయంగా రోడ్డుపై వ్యాపారం కొనసాగించారు. ఇదిచూసి అక్కడున్నవారంతా తీవ్ర విమర్శలు చేశారు. అధికారులంటే లెక్కలేనితనాన్ని చూసి నిర్ఘాంతపోయారు. ఇప్పటికైనా అధికారులు ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని అక్కడ ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూడాలని కోరుతున్నారు.

# పెళ్లిలో మటన్ కోసం గొడవ

- రాళ్లు, కర్రలతో బీభత్సం
- పగిలిన తలాలు, బాధితులను ఆస్పత్రిలో చేర్పించిన పోలీసులు
- నిజామాబాద్ జిల్లా నవీపేట్‌లో ఘటన

**నిజామాబాద్, ప్రజానావ:** నిజామాబాద్ జిల్లా నవీపేట్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. నవీపేట్ లో ఒక జంట వివాహ వేడుక గ్రాండ్‌గా జరింది. వేడుకకు అమ్మాయి, అబ్బాయి తరఫున బంధువులు చాలా మంది హాజరయ్యారు. పెళ్లిలో వధూవరులను అందరు ఆశీర్వదించారు. గిఫ్టులు కూడా ఇచ్చేశారు. ఇంకా.. భోజనాలకు వెళ్లిపోయారు. అక్కడ మటన్ ఉండడంతో చాలామంది తినేందుకు క్యూ కట్టారు. అయితే.. ఇక్కడే పెద్ద రచ్చ జరిగింది. వధూవరుల తరఫు బంధువులు మటన్ కోసం గొడవ పడ్డారు. ఒకరిని మించి మరొకరు తోసేసుకున్నారు. అంతేకాకుండా.. అది కాస్త కొట్టుకొవడం వరకు వెళ్లింది. ఇంతలో కొందరు రాళ్లు, కర్రలతో అక్కడ బీభత్సం సృష్టించారు. ఈ క్రమంలో కొంతమందికి తలలు కూడా పగిలాయి. దీంతో పచ్చని పెళ్లి కాస్త రణరంగంగా మారింది. అక్కడ కొంత మంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. పెళ్లి మండపానికి చేరుకున్న పోలీసులు తీవ్రంగా గాయపడ్డ వారిని దగ్గరలోని ఆస్పత్రికి తరలించారు. కొంతమంది యువకులు.. గొడవలు జరుగున్నప్పుడు వీడియోలు తీశారు. ప్రస్తుతం ఆ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.



# ఏసీబీ వలలో మరో అవినీతి తిమింగలం

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అసిస్టెంట్ రిజిస్ట్రార్

**హైదరాబాద్, ప్రజానావ:** లంచం డిమాండ్ చేసి తీసుకున్న ఆరోపణలపై మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ కార్యాలయంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ బి శ్రీనివాసరాజును అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం పట్టుకున్నారు. నవభారత్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్‌లో ఫిర్యాదుదారు, అతని స్నేహితుడిపై పెట్టిన కేసులలో తమకు అనుకూలంగా ఉన్న అధికారాన్ని చూపించడానికి శ్రీనివాసరాజు ఫిర్యాదుదారుని నుండి రూ.లక్ష లంచం డిమాండ్ చేసి స్వీకరించినట్లు ఎసిబి అధికారులు తెలిపారు. అతని నుంచి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు. జ్యుడీషియల్ కస్టడీకి తరలించిన అధికారిని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో తదుపరి విచారణ కొనసాగుతోంది.




# రొటీన్‌కు భిన్నంగా సరిపోదా శనివారం

ఎప్పటికప్పుడు జోనర్లు మారుస్తూ సినిమాలు చేస్తున్న కథానాయకుడు నాని 'అంటే... సుందరానికి' తర్వాత నాని – వివేక్ ఆత్రేయ కలిసి చేసిన చిత్రమిది. తొలి సినిమాతో మిశ్రమ ఫలితాన్ని సొంతం చేసుకున్న ఈ కలయిక. ఈసారి ఎలాంటి ప్రభావం చూపించింది. 'సరిపోదా శనివారం' కథేంటంటే..: సూర్య (నాని)కి చిన్నప్పట్నుంచీ కోపం ఎక్కువ. ఆ కోపాన్ని అదుపులో పెట్టడం కోసం తను చనిపోతూ ఓ మాట తీసుకుంటుంది తల్లి ఛాయాదేవి (అభిరామి). అప్పట్నుంచి వారమంతా ఎంతగా కోపం వచ్చినా నియంత్రించుకుంటూ, శనివారం మాత్రమే తన కోపానికి కారణమైన వాళ్ల పని పడుతుంటాడు. వారమంతా చిత్రగుప్తుడులా చిట్టా రాసుకుంటూ, శనివారం యముడిలా చెలరేగిపోతాడన్న మాట. దాంతో ఆ గొడవలు ఇంటిదాకా వస్తుంటాయి. తండ్రి (సాయికుమార్), అక్క (అదితి) ఎన్నో ఇబ్బందులు పడుతుంటారు. ఎన్.ఎల్.ఐ.సిలో మంచి ఉద్యోగిగా పేరు తెచ్చుకున్న సూర్య చిట్టాలోకి సీఐ దయానంద్ (ఎస్.జె.సూర్య) చేరతాడు. తన సొంత అన్న కూర్మానంద్ (మురళీశర్మ)తోనే వైరం ఉన్న సీఐ దయానంద్ కథేమిటి?అతనికీ, సోకులపాలెం అనే ఊరికీ సంబంధమేంటి? దయానంద్‌పై సూర్యకు ఉన్న కోపం, సోకులపాలేనికి ఎలాంటి మేలు చేసింది? వీళ్ల కథలోకి చారులత (ప్రియాంక మోహన్) ఎలా ప్రవేశించింది? అన్నది చిత్ర కథ! వివేక్ ఆత్రేయ మార్క్ తెలివైన కథనంతో సాగే ఓ యాక్షన్ డ్రామా ఇది. విడుదలకు ముందు చిత్రబృందం కూడా కథ కంటే, ఆ కథని ఎలా చెప్పామన్నదే కీలకం అంటూ ప్రచారం చేసింది. అందుకు తగ్గట్టే బలమైన పాత్రలు, సంఘర్షణకి వైవిధ్యమైన కథనాన్ని మేళవించి 'సరిగ్గా సరిపోయింది' అనిపించేలా చిత్రాన్ని మలిచే ప్రయత్నం చేశాడు దర్శకుడు. ఏ కథ అయినా అమ్మ నుంచే మొదలవుతుందంటూ అమ్మ, ఆమె తన కొడుకు నుంచి తీసుకున్న మాటతోనే సినిమా ప్రారంభమవుతుంది. ఆ ఎపిసోడ్‌తోనే సినిమాకి ఈ పేరు ఎందుకో స్పష్టమవుతుంది. కథ, పాత్రల పరిచయంతో కూడిన ఆరంభ సన్నివేశాలు కాస్త నెమ్మదిగా అనిపించినా, దయా పాత్ర ప్రవేశంతో అసలు కథ ఊపందుకుంటుంది. సోకులపాలెంని ఓ వస్తువులా చూస్తూ, తన కోపాన్ని ఆ ఊరిపై చూపించే ఇన్‌స్పెక్టర్ దయ, అతనికి అన్నతో ఉన్న వైరం చిత్రంలో కీలకం. ఆరంభం, మలుపు, పీటముడి, మధ్యభాగం, ముగింపు అంటూ పార్శ్వాలుగా కథని చెప్పే ప్రయత్నం చేశాడు దర్శకుడు. మలుపు అంకం నుంచి సన్నివేశాలు ఆసక్తికరంగా సాగిపోతుంటాయి. ఆ క్రమంలోనే పరిచయమయ్యే చారులత, కూర్మానంద్ పాత్రలు... వాటి ద్వారానే అన్నదమ్ముల మధ్య సంఘర్షణ, సోకులపాలెం కథలు వెలుగులోకి వచ్చే క్రమం ప్రేక్షకుడిని సినిమాలో లీనం చేస్తాయి. సూర్య, చారులత ప్రేమకథలో వచ్చే ఈగ స్టోరీ నవ్విస్తుంది. సినిమాలో కీలకమైన ప్రతి పాత్ర వెనకా ఓ కథ ఉంటుంది. ఆ కథల్ని వివరించే క్రమంలో కొన్ని సన్నివేశాలు నెమ్మదిగా సాగుతున్న భావన కలిగినా, పీటముడి, మధ్యభాగం సినిమాని మరో స్థాయికి తీసుకెళ్లాయి. సూర్య, చారులత దగ్గరయ్యే సన్నివేశాలు... చారులతకి సూర్య తన శనివారం సంగతిని చెప్పాలనుకోవడం, ఆ క్రమంలోనే వచ్చే యాక్షన్ ఎపిసోడ్, విరామ సన్నివేశాలు ద్వితీయార్థంపై మరిన్ని అంచనాల్ని పెంచాయి. అప్పటి నుంచి కథ సూర్య వర్సెస్ దయా అన్నట్టుగా మారిపోతుంది. సోకులపాలెంలో ధైర్యం నింపడం కోసం సూర్య, చారు కలిసి ఓ వ్యూహాన్ని రచించడం, ఆ క్రమంలో అనూహ్యంగా చోటు చేసుకునే సంఘటనలు, సూర్య ఇంట్లో సాగే పోరాట ఘట్టాలు ఆకట్టుకుంటాయి. కోపం నలుగురిలో ధైర్యాన్ని నింపేలా ఉండాలంటూ పతాక సన్నివేశాల దిశగా సినిమా సాగుతుంది. నాని యాక్షన్ అవతారం ఆకట్టుకుంటుంది. సూర్య పాత్రలో ఒదిగిపోయాడు. ఉద్యోగిగా సహజ సిద్ధమైన లుక్, నటనతో ఒకవైపు అలరిస్తూనే, మరోవైపు కోపంతో రగిలిపోయే కోణాన్ని ప్రదర్శించాడు. ఎస్.జె.సూర్య పోషించిన ఇన్‌స్పెక్టర్ దయానంద్ పాత్ర సినిమాకి కీలకం. క్రూరత్వం ప్రదర్శిస్తూ, తన చూపులతోనే భయపెడుతూ విలనిజం ప్రదర్శించాడు. ఆ పాత్రకి సరైన ఎంపిక అని చాటి చెప్పారు. చారులత పాత్రలో ప్రియాంక మోహన్ అలరిస్తుంది. నా జడ్జిమెంట్ ఎప్పుడూ తప్పే అంటూ మురళీశర్మ తెరపై కనిపించిన విధానం, ఆయన పాత్ర సినిమాకి మరో ఆకర్షణ. సాయికుమార్, అదితి బాలన్, అభిరామి, హర్షవర్ధన్, మైమ్ మధు, అజయ్ తదితరులు కీలకమైన పాత్రల్లో కనిపించి మెప్పిస్తారు.



# హీట్ పెంచుతున్న దిశా పటాని

దిశా పటాని ప్రధానంగా హిందీ చిత్రాలలో పని చేస్తున్నారు. పటాని తెలుగు చిత్రం లోఫర్ తో సినీ రంగ ప్రవేశం చేసింది. ఇటీవల పాన్ వరల్డ్ బ్లాక్ బస్టర్ కల్కిలో ప్రభాస్ పక్కన నటించింది. ఆమె ఫోర్బ్స్ ఇండియా 2019 సెలబ్రిటీ 100 జాబితాలో కనిపించింది. తాజాగా కొన్ని సిజ్లింగ్ ఫొటోలతో కుర్రాళ్లను ఫిదా చేస్తుంది ఈ బ్యూటీ. 13 జూన్ 1992న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని బరేలీలో హిందూ రాజపుత్ కుటుంబంలో జన్మించింది వయ్యారి భామ దిశా పటాని.ఈ ముద్దుగుమ్మ తండ్రి జగదీష్ సింగ్ పటానీ పోలీసు అధికారిగా పని చేస్తున్నారు. తల్లి పద్మ పటాని హెల్త్ ఇన్‌స్పెక్టర్. ఈ వయ్యారి అక్క ఖుష్బూ పటానీ ఇండియన్ ఆర్మీలో లెఫ్టినెంట్. ఆమెకి సూర్యాంశ్ పటానీ అనే తమ్ముడు కూడా ఉన్నాడు.లక్నోలోని అమిటీ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చేస్తున్న సమయంలో అవకాశం రావడంతో మధ్యలోనే వదిలేసింది. 2013లో ఇండోర్ వేదికగా జరిగిన పాండ్స్ ఫెమినా మిస్ ఇండియా వేడుకలో మొదటి రన్నరప్‌గా నిలిచింది ఈ వయ్యారి. 2015లో మెగా హీరో వరుణ్ తేజ్ సరసన తెలుగు యాక్షన్ డ్రామా లోఫర్ తో చలనచిత్ర అరంగేట్రం ఈ వయ్యారి భామ. 2016లో సుశాంత్ సింగ్ హీరోగా ఎం.ఎస్. ధోని: ది అన్‌టోల్డ్ స్టోరీలో ఓ కీలక పాత్రలో నటించింది ఈ అందాల తార. ఇటీవల తెలుగు ఇండియన్ ఎపిక్ సైన్స్ ఫిక్షన్ డిస్టోపియన్ చిత్రం కల్కి 2898 ఏడిలో ప్రభాస్ పక్కన ఆకట్టుకుంది. ప్రస్తుతం సూర్య హీరోగా తెరకెక్కుతున్న కంగువ అనే ఓ తమిళ లో ఓ కీలక పాత్రలో నటిస్తుంది ఈ బ్యూటీ. దీంతో పాటు వెల్కమ్ టు ది జంగిల్ అనే ఓ హిందీ కూడా చేస్తుంది ఈ ముద్దుగుమ్మ.

# రాజమౌళితో సినిమా చేయాలనుంది

## నటుడు విక్రమ్ వెల్లడి



విక్రమ్ తాజా సినిమా 'తంగలాన్' విడుదలైన అన్ని ప్రాంతాల్లో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. దీంతో ఈ సినిమాను బాలీవుడ్‌లోనూ విడుదల చేయనున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన డబ్బింగ్ పనులు పూర్తయ్యాయి. సెప్టెంబర్ 6న 'తంగలాన్' బీటౌన్‌లో విడుదల కానుంది. ఈనేపథ్యంలో ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఒకే రకమైన పాత్రలంటే ఆసక్తి ఉండదు. ఒకవేళ నేను అలా చేస్తే నా అభిమానులు నిరాశ పడతారు. అలాంటి చిత్రాలు కమర్షియల్‌గా హిట్ అయినప్పటికీ ఒకేతరహా పాత్రలనే ఎందుకు ఎంచుకుంటున్నారని మీడియా కూడా నన్ను ప్రశ్నించే అవకాశం ఉంది. అది నా శైలికి భిన్నం. అందుకే ప్రతి సినిమాకు కొత్తరకంగా ప్రయత్నిస్తాను. ఇండస్ట్రీలో ఉన్న కొంతమంది నటీనటులు మాత్రమే ఇలా భిన్నంగా ప్రయత్నిస్తుంటారు. నా సినిమా వస్తుందంటే నా అభిమానులు కొత్తదనాన్ని కోరుకుంటారు. నా చిత్రాలు 'అపరిచితుడు', 'పొన్నియిన్ సెల్వన్' హిందీలో మంచి విజయాన్ని సాధించాయి. త్వరలో హిందీలో విడుదల కానున్న 'తంగలాన్'ను కూడా అదేస్థాయిలో ఆదరిస్తారని ఆశిస్తున్నా. నా అభిరుచికి సరిపోయే పాత్రలు వస్తే హిందీ చిత్రాలు చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాను. అలాంటి స్క్రిప్ట్‌తో ఎవరైనా సంప్రదిస్తే ఆనందంగా అంగీకరిస్తాను. మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన పొన్నియిన్ సెల్వన్ భారీ ప్రేక్షకాదరణను సొంతం చేసుకోవడమే కాకుండా 4 జాతీయ అవార్డులను గెలుచుకోవడం ఎంతో ఆనందంగా ఉంది. నాకు కూడా అవార్డు వచ్చిఉంటే ఇంకా సంతోషించేవాడిని. ఆ చిత్రం చరిత్రలో నిలిచిపోతుంది. మణిరత్నం దాన్ని అద్భుతంగా తెరకెక్కించారు. రాజమౌళితో సినిమా గురించి చర్చలు జరిపిన విషయం వాస్తవమే. ఆయనతో సినిమా చేస్తాను. కానీ, దానికి సమయం పడుతుంది. భారతదేశంలోని అత్యంత గొప్ప దర్శకుల్లో రాజమౌళి ఒకరు. మేము సరైన స్క్రిప్ట్ కోసం ఎదురుచూస్తున్నాం. నేను ఇప్పటివరకు చేసిన చిత్రాల్లో 'కోబ్రా' అత్యంత కష్టమైనది. కానీ, అది అనుకున్నస్థాయిలో ప్రేక్షకాదరణను సొంతం చేసుకోలేదు. ఒక నటుడిగా నాకు సంతృప్తినిచ్చింది. కొన్నిసార్లు సినిమాకు ప్రశంసలు వస్తాయి. కానీ, కలెక్షన్లు రావు. కోబ్రాలో నేను చేసిన ఎన్నో సన్నివేశాలు సవాలుగా అనిపించాయి.

# ఫ్లాప్ అయినా భలేగా కలెక్షన్లు

## ఆదిపురుష్‌పై దర్శకుడు ఓం రౌత్



రెబల్ స్టార్ ప్రభాస్, బాలీవుడ్ నటి కృతి సనన్ ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం ఆదిపురుష్ ఓం రౌత్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం భారీ అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద అట్టర్‌ఫ్లాప్‌గా నిలిచింది. ఇక ప్రభాస్ రాధేశ్యామ్ తర్వాత మరో డిజాస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే తాజాగా ఈ సినిమా డిజాస్టర్‌పై దర్శకుడు ఓం రౌత్ స్పందించాడు. ఆదిపురుష్ అభిమానుల అంచనాలను అందుకోలేక పోయిందని అయితే ఈ సినిమా ఫ్లాప్ అందుకున్న బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్ సాధించిందని తెలిపాడు. ఇక ఆదిపురుష్ విడుదలయిన అనంతరం తనపై వచ్చిన ట్రోల్స్‌పై స్పందిస్తూ.. సోషల్‌మీడియాలో ముక్కు, ముఖం తెలియని వాళ్లు చేసే ట్రోల్స్‌ను మనం పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదు. ఆదిపురుష్ బాక్సాఫీస్ వద్ద మంచిగా ఆడింది. ఈ సినిమా తొలిరోజే రూ.70 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఓవరాల్‌గా రూ.400 కోట్లకు పైగా కలెక్షన్స్‌ను రాబట్టింది. ఇందులో తెలంగాణ. ఆంధ్రా నుంచే రూ.200 కోట్ల వరకు వచ్చాయి. దీన్ని బట్టి చెప్పవచ్చు ఈ సినిమా హిట్ అయ్యిందా అనేది అంటూ రౌత్ చెప్పుకొచ్చాడు.

## యూపీ బుల్‌డోజర్లకు సమర్థన
# తెలంగాణలో విమర్శలా ?

**బీజేపీ ద్వంద్వ నీతికి సమాధానం చెప్పాలి**



**హైదరాబాద్, ప్రజానావ:** యూపీ బుల్‌డోజర్లు తెలంగాణలోనూ ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. కాకపోతే అక్కడిలాగా ఇక్కడ ఎంతకాలం అన్న సందేహాలు వస్తున్నాయి. ఇక్కడ మాత్రం బిజెపి హర్షించలేక పోతున్నది. బిజెపి ద్వంద్వనీతికి ఇది పరాకాష్టగా చూడాలి. కూల్చివేతలను స్వాగతించకుండా రాజకీయ విమర్శలు చేయడం బిజెపికే చెల్లింది. హైడ్రా దాడుల ద్వారా రేవంత్‌రెడ్డి ప్రజల్లో భరోసా కల్పించారు. ప్రజా నాయకుడన్న పేరు తెచ్చుకుంటున్నారు. ప్రజలకు చేరువయ్యే క్రమంలో కొంతవరకు విజయం సాధించారు. డబ్బా హోదా బాగా ఉన్న కబ్జాదారుల గుట్టు రట్టయిందని, వారిని కూడా చట్టం దృష్టిలో దోషులగా నిలబెట్టారని ప్రశంసిస్తున్నారు. ఈ కూల్చివేతల వల్ల, రేవంత్‌రెడ్డికి కొంత ఇమేజ్ పెరిగింది. దొరికింది. ప్రజల దృష్టి మరల్చడానికే ఈ 'హైడ్రా' అధ్యాయం అని ప్రతిపక్షాలు అంటున్నాయి. బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలకు తోడుగా అన్నట్లుగా బిజెపి నేతలు కూడా దీనిని దృష్టి మరల్చే కార్యక్రమంగా చూడడం, విమర్శలు చేయడం సరికాదు. వారు బిఆర్ఎస్ ఎజెండాలో నడుస్తున్నారని జనం మండిపడుతున్నారు. రేవంత్ రెడ్డి పాలనలో సతమతమవుతున్నారని, తన ముద్ర చూపించలేకపోతున్నారని ఎకసక్కెం మాటలు అంటున్నారు. అసలు ఇంకా పట్టే సంపాదించలేదని విమర్శించేవారి జాబితాలో చేరారు. ఒకప్పుడుచెరువుల పట్టణంగా వర్ధిల్లిన హైదరాబాద్‌ను కబ్జాకోరులు ఆక్రమించేశారు. రియల్ దందాలు చేస్తున్నారు. ఆపార్ట్‌మెంట్లు కట్టి అమ్ముకుంటున్నారు. అయినా ఎవ్వరూ పట్టించుకోలేదు. బిజెపి కూడా ఒక్క పోరాటం కూడా చేయలేదు. ఇకనైనా ఆక్రమణలను నిరోధించి, ఉన్న మేరకైనా నగరాన్ని కాపాడుకోవాలన్న స్పృహ వారిలో కలగడం లేదు. ఆక్రమణలకు మూలకారకులెవరు అన్న చర్చ జరిపి వారిని దోషులగా నిలబెట్టాలన్న ప్రయత్నంలో బిజెపి వెనకబడి పోయింది. చేస్తున్న పనులను ప్రోత్సహించివుంటే బిజెపి గ్రాఫ్ పెరిగేది. ఘరానా బాబులు ఆక్రమించగా, వారికి అనుమతుల తివాచీలు పరిచిందెవరన్నది బయటకు రావాలి. బాధ్యులైన అధికారులు శిక్ష నుంచి తప్పించుకోకుండా చూడాల్సిన బాధ్యత బిజెపి పైనా ఉంది. ప్రభుత్వ భూములలో తలదాచుకునేవారిని అత్యుత్సాహంతో ఈడ్చిపారేసిన అధికారులు ఈ కబ్జాలకు ఎలా వత్తాసు పలికారో ప్రజలకు తెలియాలి. మహానగరంలో వరదలు ముంచెత్తినప్పుడు గొంతు చించుకున్న బిజెపి నేతలు ఇప్పుడు గొంతు సవరించుకుని మాట్లాడుతున్నారు. అస్మదీయుల కైనా నోటీసులు, కూల్చివేతలు తప్పవని ముఖ్యమంత్రి చెప్పడం ద్వారా చేసిన హెచ్చరికలను కఠినంగా అమలు చేయాలి. అక్రమార్కులను బోనెక్కించాలి. రేవంత్‌రెడ్డి ఇమేజ్‌ను 'హైడ్రా' ఎంతవరకు తీసుకెళుతుందన్నది.. రేపటి చర్యలను బట్టి ఉంటుంది. కూల్చివేతల సారథిగా పోలీసు అధికారి రంగనాథ్‌కు హైడ్రా ద్వారా వణుకు పుట్టిస్తున్నారు. అయితే కూల్చివేత చర్యలు ఆగిపోయినప్పుడు మాత్రం రేవంత్‌రెడ్డికే అప్రతిష్ట దక్కుతుంది. ఆక్రమణదారులు ప్లట్లుగా అమ్ముకుని సొమ్ముచేసుకున్నారు. వారిని గుర్తించి డబ్బులు కూడా రాబట్టాలి. కొనుక్కున్న మధ్యతరగతి ప్రజలు నష్టపోకుండా చూడాలి. చెరువులు అయినా, మూసీ రక్షణ అయినా, కఠినంగా వ్యవహరిస్తే హైదరాబాద్ బాగుపడు ఉంది. ఇప్పటిదాకా జరిగిన కబ్జాలు, జలాశయాలకు కల్పించిన అవరోధాలు, ఎంతవరకు దిద్దుబాటు చేయగలమో పరిశీలించి, ఆ దిశగా చర్యలు చేపట్టాలి, నగర జీవనాన్ని మరింత క్షేమం, సౌకర్యం, పర్యావరణ హితం చేయడమే కర్తవ్యాలుగా ఉండాలి. వర్షప్రవాహాలను ప్రభావితం చేసి, నిర్మాణాలు చేసినవారి నుంచి పెద్ద ఎత్తున జరిమానాలు వసూలు చేయాలి. నగర పర్యావరణాన్ని, జలవనరులను రక్షించడానికి కఠిన నిబంధనలు తీసుకుని రావాలి. అధికార యంత్రాంగాన్ని, రాజకీయ నాయకులను కబ్జాలకు బాధ్యులను చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరగలదు.



మొన్నటి ఎన్నికల్లో హస్తానికి చేరువైన సిపిఐ, సిపిఎంలు ఇప్పుడు కొంత కటువుగానే ఉండాలని చూస్తున్నట్లుగా ఉంది. వివిధ అంశాలపై సమయానుకూలంగా విమర్శలు గుప్పిస్తున్నారు. హామీల అమలు నుంచి రుణమాఫీ దాకా? రుణమాఫీ నుంచి కవిత బెయిల్ దాకా.. కాంగ్రెస్ పార్టీతో విభేదిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇదంతా చూస్తుంటే కాంగ్రెస్ విషయంలో కొంత కటువుగానే ఉండాలని భావిస్తున్నట్లు కనిపిస్తోంది. తెలంగాణలో లెఫ్ట్ పార్టీలు, కాంగ్రెస్ మధ్య ఏదో జరుగుతోందన్న చర్చ ఇప్పుడు కీలకంగా మారింది.

## హామీలపై పెరుగుతున్న
# లెఫ్ట్ పార్టీల స్వరం

- **అమలు చేసి చూపాలన్న డిమాండ్**
- **మరీ అంటకాగే చర్యలకు దూరంగా ఉండేయత్నాలు**

**హైదరాబాద్, ప్రజానావ:** అధికారంలోకి వచ్చిన కొత్తలో.. అంతా సవ్యంగానే నడించింది. అసెంబ్లీలో సీపీఐ సభ్యుడు కూనంనేని కూడా అధికారపక్షంతోనే ఆశీనులవుతూ.. అంశాలవారీగా ప్రభుత్వానికి మద్దతు తెలుపుతూ వస్తున్నారు. ఇటీవల రాఘవులు, జూలకంటి రంగారెడ్డి సహా పలువురు నేతలు సైతం సీఎం రేవంత్‌తో ములాఖత్ కావడంతో సీపీఎం కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉంటుందన్న సంకేతాలు ఇచ్చారు. అయితే కొన్నాళ్లుగా లెఫ్ట్‌పార్టీలకు, కాంగ్రెస్‌కు మధ్య .. కొంత గ్యాప్ ఏర్పడిందని అనిపిస్తోంది. రుణమాఫీపై విపక్ష బిఆర్ఎస్, బిజెపిల విమర్శలకు తోడు ఇప్పుడు సిపిఐ కూడా స్వరం కలిపింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అందరికీ రుణమాఫీ చేయాలని సిపిఐ కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంత్రులు ఒక్కొక్కరు ఒక్కో మాట కాకుండా అందరూ కలిసి ఒకే మాట చెప్పాలని డిమాండ్ చేశారు. అయితే రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్‌తో పోల్చితే కాంగ్రెస్ వెయ్యి పాళ్ళు నయమని అంటూనే కొంత నిరసన స్వరం వినిపించారు. ఇదే సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలు చూస్తుంటే సిపిఐ కూడా అధికార కాంగ్రెస్‌పై కొంత అసహనంతో ఉన్నట్లుగా కనిపిస్తోంది. రుణమాఫీ విషయంలో పట్టింపులు ఎందుకని కూనంనేని ప్రశ్నించారు. ఇచ్చినవి ఇచ్చామని.. ఇవ్వనివి లేదని చెప్పాలని పేర్కొన్నారు. రేషన్ కార్డుకు నిబంధన ఎందుకని ఆయన ప్రశ్నించారు. చిన్న ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని.. వారికి రుణమాఫీ చేయరా అని కూడా కూనంనేని నిలదీశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు అందరికీ రుణమాఫీ చేయాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పులిమీద స్వారీ చేస్తున్నారని అన్నారు. చెరువుల ఆక్రమణలపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఐపీఎస్ రంగనాథ్ మంచి మనిషి అని... పనిలో స్పీడ్ ఉందని కూనంనేని కొనియాడారు. చెరువులు, శికం భూమిలో పర్మిషన్ ఇచ్చిన అధికారులు, మంత్రులపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌ను రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. అలాగే చెరువుల పునరుద్ధరణ చేపట్టాలని కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు అని స్పష్టం చేశారు. రుణమాఫీపై రైతులు ధర్నాలు చేస్తే తాము మద్దతు ఇస్తామని కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేయకపోయినా ఇప్పటి ప్రభుత్వంపై రాళ్లు వేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో హైడ్రా అనే పేరుతో జనాలను భయపడుతున్నారని.. హైడ్రా నుంచి సామాన్యులకు విముక్తి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ఉనికి కోసం పోరాడుతుందని.. ఇక బీఆర్ఎస్ కోలుకోవడం కష్టం అని కూడా వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ వీడేందుకు చాలా మంది ఎమ్మెల్యేలు ఎదురుచూస్తున్నారని.. సమయం కోసం వేచి చూస్తున్నారని కూనంనేని సాంబశివరావు అన్నారు. మొత్తంగా ఈ వ్యాఖ్యలను బట్టి కూనంనేని కొంత కటువుగానే కాంగ్రెస్‌ను హెచ్చరిస్తున్నారని భావించాలి. ప్రధానంగా రుణమాఫీ విషయంలో ప్రభుత్వపెద్దలు చెబుతున్న వ్యాఖ్యలు ఒకలా ఉంటే.. మిత్రపక్షంగా వాటిని సమర్థించాల్సిన సీపీఐ.. మరోవిధంగా స్పందిస్తుండటం రాజకీయంగా ఏదో శకునాన్ని సూచిస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రుణమాఫీ జరిగిపోయిందనీ రైతులకు ఇప్పటి వరకు ఈస్థాయిలో మేలు చేసింది తమ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పెద్దలు చెబుతున్నారు. రుణమాఫీ అంశంలో.. ప్రతిపక్షంగా బీఆర్ఎస్ యుద్ధం చేయడం కామన్. కానీ, మిత్రపక్షంగా ఉన్న సీపీఐ కూడా? అదే తరహా వ్యాఖ్యలు చేస్తుండటం ఆసక్తి రేపుతోంది. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా రుణమాఫీ పూర్తిచేసి తీరాల్సిందేనంటున్న ఎమ్మెల్యే కూనంనేని రైతులకు కండీషన్లు పెట్టడం కరెక్ట్ కాదంటున్నారు. ఇచ్చిన మాట ప్రకారం వెళ్లకపోతే? ప్రభుత్వానికే నష్టమంటూ హెచ్చరిస్తున్నారు. ఇటీవల ఖమ్మంలో మంత్రి తుమ్మలను సీపీఐ శ్రేణులు అడ్డుకోవడం కూడా రాజకీయంగా చర్చనీయాంశమైంది.

## త్యాగరాయ గానసభలో
# మరో ఆడిటోరియం

**ప్రారంభించిన మాజీ ఐఎఎస్ అధికారి కెవి రమణ**





**హైదరాబాద్, ప్రజానావ:** దశాబ్దాల ఘన సాంస్కృతిక, సాహిత్య చరిత్రతో ఎందరో కళాకారులు, సాహిత్యకారుల వైభవానికి కళామతల్లిగా ఆశీర్వదించిన శ్రీ త్యాగరాయ గానసభలో మరో ఆడిటోరియం అందుబాటులోకి వచ్చింది. ఇక్కడ అనేక సంగీత ఉత్సవాలకు, ఉచిత సంగీత, నాట్య తరగతులకు నూతనంగా ఏడో ఆడిటోరియాన్ని ప్రారంభించడం శుభపరిణామమని ప్రభుత్వ ప్రత్యేక సలహాదారు కేవీ. రమణాచారి అన్నారు. హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో నూతనంగా ఏర్పాటైన సంగీత నాట్య కళా వేదికను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసిన ప్రముఖ రచయిత, ఆంధ్ర ప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారిక మాసపత్రిక 'ఆరాధన' పూర్వ సంపాదకులు పురాణపండ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సంగీత, నాట్య రంగాలలో కొత్త తరాల శిక్షణకోసం శ్రమించి, పరిశ్రమించి మరీ త్యాగరాయ గానసభ అధ్యక్షు లు జనార్ధన మూర్తి ఇంత వైభవాన్ని మిత్రుల సహకారంతో నిర్మించడం ఏడు కొండలవాడి దయేనని అభినందించారు.కేంద్ర ఫిలిం సెన్సా ర్ బోర్డు సభ్యులు, త్యాగరాయ గానసభ అధ్యక్షులు కళా జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పాత్రికేయులు శంకరనారాయణ, త్యాగరాయగాన సభ కమిటీ సభ్యులు చక్రపాణి ప్రసాద్, పద్మజ నీలిమ, గీత పాల్గొన్నారు. సభలు, సమావేశాలకు సహజంగా దూరంగా వుండే పురాణపండ శ్రీనివాస్ ఈ చక్కని కార్యక్రమానికి హాజరవ్వడంతో పలువురు సాహితీ, సాంస్కృతిక రంగాల ప్రముఖులు ఆప్యాయంగా పలకరించడం విశేషం.

## మైసూరు దసరా ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు

**ఉత్సవాల కోసం చేరుకుంటున్న భారీ ఏనుగులు**



**మైసూరు:** దేశంలో అనేక ప్రాంతాల్లో శరన్నవరాత్రి ఉత్సవాలు జరిగినా దసరా అంటే మైసూర్ ఉత్సవాలపైనే చర్చ ఉంటుంది. మైసూర్ దసరా ఉత్సవాలు ఎంతోకాలంగా ప్రజలను అలరిస్తున్నాయి. త్వరలో దసరా పండగ రానున్న నేపధ్యంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మైసూర్ దసరా సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో ప్రధాన ఆకర్షణ అయిన ఏనుగుల బృందానికి శిక్షణ కొనసాగుతుంది. కెప్టెన్ అభిమన్యు నేతృత్వంలోని 9 ఏనుగులు మొదటి దశలో ప్యాలెస్ సిటీ మైసూర్‌కు చేరుకున్నాయి. రాజబీడీలో దసరా ఏనుగులకు శిక్షణ కొనసాగుతోంది. ఈ ఏడాది దసరా ఉత్సవాల్లో పాల్గొనే ఏనుగులు మెల్లగా మైసూరుకు చేరుకుంటున్నాయి. ఈ ఉత్సవాల్లో ఏనుగులకు అగ్రతాంబూలం ఉంటుంది. అభిమన్యు అనే ఏనుగు 1970లో కొడగు జిల్లాలోని హెబ్బల్లా అటవీ ప్రాంతంలో బంధించబడింది. అప్పుడు ఈ ఏనుగును పట్టుకుని మచ్చిక చేసుకుని చికిత్స చేసి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. 2012 నుంచి దసరా వేడుకల్లో పాల్గొంటున్న అభిమన్యు 2015 నుంచి దసరా సందర్భంగా మైసూర్ ఆర్కెస్ట్రా రథాన్ని లాగే బాధ్యతను నిర్వహించింది. గత 4 సంవత్సరాలుగా బంగారు బండారాన్ని మోసే బాధ్యతాయుతమైన పని చేస్తోంది. ఏకలవ్య అనే ఈ ఏనుగు 2022లో ముదిగెరె అటవీ ప్రాంతంలో బంధించబడింది. ఏకలవ్య తొలిసారి దసరా వేడుకల్లో పాల్గొంటుంది. ధనంజయ ఏనుగు 2013లో హాసన్ జిల్లా యసలూరు అటవీ ప్రాంతంలో పట్టుబడింది. అడవి , పులుల ట్రాపింగ్ ఆపరేషన్‌లలో విజయవంతంగా పని చేస్తుంది. గత 6 సంవత్సరాలుగా టైటిల్ ఏనుగుగా దాపర మహోత్సవ్‌లో పాల్గొంటుంది. వరలక్ష్మి అనే ఏనుగును 1977లో కాకనకోటే అటవీ ప్రాంతంలో పట్టుకున్నారు. 9 సార్లు అంబారి ఏనుగు కుమ్మి ఏనుగుగా దసరా వేడుకల్లో పాల్గొనగా, ఈసారి కూడా దసరా వేడుకల్లో పాల్గొంటోంది. భీమాఏనుగు 2000 సంవత్సరంలో భీమనకట్టే అటవీ ప్రాంతంలో బంధించబడింది, అడవి పిల్లి, పులుల వేట కార్యకలాపాలలో ఉపయోగించబడుతుంది. 2017 దసరా మహోత్సవంలో వార్షికంగా 2022 నుంచి పట్టదానేన పాల్గొని ఈసారి కూడా దసరా మహోత్సవాల్లో పాల్గొంటోంది. తల్లి నుండి విడిపోయిన లక్ష్మి ఏనుగు 2002లో దొరికింది. అటవీ శాఖ డిపార్ట్‌మెంటల్ లోని ఏనుగుల శిబిరంలో సంరక్షణ పొందుతోంది. గత 3 సంవత్సరాలుగా దసరా మహోత్సవాల్లో పాల్గొంటూ ఈ ఏడాది దసరా మహోత్సవాల్లో కూడా పాల్గొంటోంది. రోహిత్ ఏనుగు 2001లో హెడియాల అటవీ ప్రాంతంలో 6 నెలల పిల్లగా ఉన్నప్పుడు దొరికింది. ఈ ఏనుగు గతేడాది దసరా వేడుకల్లో పాల్గొన్నారు. ఈసారి కూడా దసరా ఉత్సవాల్లో పాల్గొననుంది. గోపి అనే ఏనుగు 1993లో కారెకొప్ప అటవీ ప్రాంతంలో పట్టుబడింది. దుబరే ఏనుగు శిబిరంలో ఉన్న ఏనుగు 13 ఏళ్లుగా దసరా వేడుకల్లో విజయవంతంగా పాల్గొంటోంది. 2015 నుండి ప్యాలెస్ నామమాత్రపు ఏనుగుగా పూజా కార్యక్రమాలలో పాల్గొంటోంది. రంజన్: ఈ ఏనుగు 2014లో హసన్ జిల్లా యసలూరు అటవీ ప్రాంతంలో పట్టుబడింది. ప్రస్తుతం పులి, ఏనుగుల క్యాప్చర్ ఆపరేషన్‌లలో విజయవంతంగా పని చేస్తోంది. గతేడాది దసరా మహోత్సవాల్లో పాల్గొని ఈసారి కూడా దసరా మహోత్సవాల్లో పాల్గొంటోంది.



## సకాలంలో స్కాలర్‌షిప్ చెల్లించండి

**ఎక్స్ వేదికగా కేటీఆర్ డిమాండ్**

**హైదరాబాద్, ప్రజానావ:** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. విద్యార్థులకు సకాలంలో స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, ఈబీసీ విద్యార్థులంటే.. ఈ కాంగ్రెస్ సర్కారుకు ఎందుకింత చిన్నచూపు..? అని కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలైనా? బోధనా ఫీజులు, ఉపకార వేతనాల జాడేది..? రూ. 5900 కోట్లకు బకాయిలు చేరుకున్నా? ప్రభుత్వంలో చలనం లేదు.. దరఖాస్తులకే దిక్కులేదన్నారు. స్కాలర్ షిప్పులను పెండింగ్‌లో పెట్టడంతో.. రోజు రోజుకూ విద్యార్థుల అవస్థలు పెరుగుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. దీంతో విద్యాసంస్థల యాజమాన్యాలకు తిప్పలు తప్పడం లేదన్నారు. మెయింటెనెన్స్ చార్జీలు కూడా రాకపోవడంతో.. వసతిగృహాల విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం, నిర్లిప్తత వల్ల.. పేద విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులపాలవుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఇకనైనా విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆగాలి.. ప్రభుత్వం వెంటనే బకాయిలన్నీ విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# ధ్యాన్‌చంద్‌కు ప్రధాని నివాళి

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. హాకీ దిగ్గజం, స్వర్గీయ మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం జాతీయ స్పోర్ట్ డేను ఘనంగా నిర్వహించాడు. ఈ మేరకు ప్రత్యేకంగా రూపొందించిన వీడియోను ప్రధాన తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేశారు. పారిస్ ఒలింపిక్స్‌కు వెళ్లిన అథ్లెట్లతో సంభాషించిన వీడియో అందులో ఉంది. భారత్ కోసం క్రీడల్లో పాల్గొన్న ప్రతి అథ్లెట్‌కు అభినందనలు చెప్పేందుకు ఇంతకుమించిన తరుణం మరొకటి ఉండదని ప్రధాని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం క్రీడలకు మద్దతుగా నిలుస్తూ..యువతకు ప్రోత్సాహం ఇచ్చేందుకు సదా సిద్ధంగా ఉంటుందన్నారు. తమకిష్టమైన క్రీడల్లో రాణించేలా క్రీడాకారులకు అండగా నిలుస్తామని ప్రధాని హామీ ఇచ్చారు. దేశ వ్యాప్తంగా క్రీడాభివృద్ధికి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటుందన్నారు. నగరాలతో పాటు ముఖ్య పట్టణాలు, మేజర్ గ్రామాల్లో అధునాతన సౌకర్యాలతో కూడిన క్రీడా ప్రాంగణాలను నిర్మించేందుకు పటిష్ఠమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్టు ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు.







# రెండో రౌండ్‌లో విజయం

- జకోవిచ్, సబలెంక ముందుకు
- యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్



**న్యూయార్క్:** ప్రతిష్మాత్మకమైన యూఎస్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్, రెండో సీడ్ నొవాక్ జకోవిచ్, 8వ సీడ్ కాస్పర్ రూడ్ (నార్వే) రెండో రౌండ్‌లో విజయం సాధించారు. మహిళల సింగిల్స్‌లో రెండో సీడ్ అరినా సబలెంక (బెలారస్), 19వ సీడ్ మార్టా కొస్టియుక్ (ఉక్రెయిన్) మూడో రౌండ్‌కు చేరుకున్నారు. ఏకపక్షంగా సాగిన పోరులో సబలెంక 6-3, 6-1 తేడాతో లూసియా బ్రొన్జెటి (ఇటలీ)ను చిత్తు చేసింది. ఆరంభం నుంచే సబలెంక దూకుడును ప్రదర్శించింది. ఏ దశలోనూ ప్రత్యర్థికి కోలుకునే ఛాన్స్ ఇవ్వలేదు. అద్భుత ఆటతో అలరించిన సబలెంక వరుసగా రెండు సెట్లు గెలిచి మ్యాచ్‌ను సొంతం చేసుకుంది. మరో పోటీలో మార్టా 7-6, 6-1 తేడా డార్ట్ (బ్రిటన్)ను ఓడించి మూడో రౌండ్‌కు చేరుకుంది. తొలి సెట్‌లో పోరు నువ్వానేనా అన్నట్టు సాగింది. అయితే టైబ్రేకర్ వరకు వెళ్లిన సెట్‌లో మార్టా జయకేతనం ఎగుర వేసింది. రెండో సెట్‌లో మాత్రం మార్టాకు ప్రత్యర్థి నుంచి ఎలాంటి ప్రతిఘటన ఎదురు కాలేదు. దూకుడుగా ఆడిన మార్టా సునాయాసంగా సెట్‌తో పాటు మ్యాచ్‌ను గెలిచి ముందంజ వేసింది. మరో పోటీలో మూడో సీడ్ కొకా గాఫ్ (అమెరికా) విజయం సాధించింది. జర్మనీ క్రీడాకారిణి మారియాతో జరిగిన పోరులో గాఫ్ 6-4, 6-0తో జయభేరి మోగించింది. కాగా, 12వ సీడ్ కసట్కినా (రష్యా) రెండో రౌండ్‌లోనే ఇంటిదారి పట్టింది. ఇతర పోటీల్లో విక్టోరియా అబరెంక (బెలారస్), స్విటొలినా (ఉక్రెయిన్), వెకిక్ (క్రొయేషియా), నవారో (అమెరికా) తదితరులు విజయం సాధించి మూడో రౌండ్‌కు చేరుకున్నారు. పురుషుల సింగిల్స్‌లో జొకొవిచ్ రెండో రౌండ్‌లో విజయం సాధించాడు. లస్లొ (సెర్బియా)తో జరిగిన పోరులో జకోవిచ్ 6-4, 6-4, 20తో జయకేతనం ఎగుర వేశాడు. మూడో సెట్‌లో లస్లొ గాయంతో వైదొలగడంతో జకోవిచ్ ముందంజ వేశాడు. మరో పోటీలో రూడ్ జయభేరి మోగించాడు. మోన్‌ఫిల్స్ (ఫ్రాన్స్)తో జరిగిన పోరులో రూడ్ విజయం సాధించాడు. ఇతర పోటీల్లో ఫ్రిట్జ్ (అమెరికా), ముసెట్టి (ఇటలీ)లు జయకేతనం ఎగుర వేశారు.

# బ్యాడ్మింటన్‌లో విరాట్‌గా మారతా

- విజయం కోసం చివరి వరక పోరాడటం కోహ్లీ నుంచి నేర్చుకుంటా
- మెరుగైన శిక్షణ ఉంటే ప్రపంచ బ్యాడ్మింటన్‌ను భారత్ శాసించడం ఖాయం
- స్టార్ షట్లర్ లక్షసేన్



**న్యూఢిల్లీ:** భారత బ్యాడ్మింటన్‌లో లక్షసేన్ అగ్రశ్రేణి షట్లర్‌గా కొనసాగుతున్న తెలిసిందే. అద్భుత ఆటతో ప్రపంచ బ్యాడ్మింటన్‌పై తనదైన ముద్రవేశాడు. ఇటీవల ముగిసిన పారిస్ ఒలింపిక్స్‌లో లక్షసేన్ అసాధారణ రీతిలో రాణించాడు. తృటిలో కాంస్యం సాధించే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న లక్షసేన్ తన భవిష్యత్తు ప్రణాళిక గురించి వివరించాడు. భారత క్రికెట్‌పై విరాట్ కోహ్లి తనదైన ముద్రవేశాడన్నాడు. తాను కూడా భారత బ్యాడ్మింటన్‌లో విరాట్‌లాగే ముందుకు సాగాలని భావిస్తున్నట్టు తెలిపాడు. బ్యాడ్మింటన్‌లో మరో విరాట్‌గా మారడమే తన ముందున్న అతిపెద్ద లక్షమని స్పష్టం చేశాడు. ఈ ఒలింపిక్స్‌లో పతకం సాధించే అవకాశం కొద్దిలో చేజారిందన్నాడు. రానున్న క్రీడల్లో ఈ లోపాన్ని సరిదిద్దుకుంటానని పేర్కొన్నాడు. వచ్చే ఒలింపిక్స్‌లో పతకం సాధించడమే లక్షంగా ముందుకు సాగుతాడనని తెలిపాడు. కాగా, భారత క్రికెట్‌ను ప్రపంచ వ్యాప్తం చేయడంలో విరాట్ కీలక పాత్ర పోషించాడన్నాడు. తాను కూడా బ్యాడ్మింటన్‌లో విరాట్ పాత్రను పోషించేందుకు సిద్ధంగా ఉన్నానని లక్షసేన్ అన్నాడు. విరాట్‌ను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతానని వివరించాడు. కష్ట సమయాల్లోనూ దూకుడుగా ఉండడం ఎలా కోహ్లిని చూస్తే సరిపోతుందన్నాడు. విజయం కోసం చివరి వరక పోరాడటం విరాట్ నుంచే నేర్చుకుంటానని పేర్కొన్నాడు. ఇక భారత బ్యాడ్మింటన్‌లో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు కొదవలేదన్నాడు. అయితే వీరికి మరింత మెరుగైన శిక్షణ లభిస్తే రానున్న రోజుల్లో భారత్ ప్రపంచ బ్యాడ్మింటన్‌ను శాసించడం ఖాయమని సేన్ జోస్యం చెప్పాడు.

### అక్సల్సెన్ సలహాలు పాటిస్తా..

మరోవైపు డెన్మార్క్ స్టార్ విక్టర్ అక్సల్సెన్ అంటే తనకు చాలా ఇష్టమన్నాడు. బ్యాడ్మింటన్‌లో తాను ఈ స్థాయికి చేరుకున్నానంటే అతనిచ్చిన సలహాలు, చిట్కాలే కారణమన్నాడు. అతని నుంచి తాను ఎంతో నేర్చుకున్నానని వివరించాడు. మైదానంలోనూ, బయట అక్సెల్సెన్ తనను ఎంతో ప్రోత్సాహం అందిస్తాడన్నాడు. అతనితో కలిసి రెండు వారాట పాటు సాధన చేసే అవకాశం వచ్చింది. దాని సద్వినియోగం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపాడు. పారిస్ ఒలింపిక్స్ సెమీస్‌లో విక్టర్ నుంచి తనకు గట్టి పోటీ ఎదురైందన్నాడు. విజయం కోసం చివరి వరకు గట్టిగా పోరాడినా ఫలితం లేకుండా పోయిందన్నాడు. మ్యాచ్ అనంతరం తన దగ్గరకు వచ్చిన విక్టర్ ధైర్యాన్ని నూరిపోసాడన్నాడు. ఇది తనకు ఎంతో ఊరటనిచ్చిందని లక్షసేన్ పేర్కొన్నాడు.






# ఐపీఎల్ అప్పుడే ఊహాగానాలు

## రోహిత్ శర్మ ఎటువైపు అంటూ చర్చలు

**ముంబై:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2025 గురించి అప్పుడే చర్చ జరుగుతోంది. ఏ జట్టులో ఓ బ్యాట్స్ మెన్ ఉంటారు. ఏ బౌలర్ ఉంటారు. టీమ్‌కు కెప్టెన్‌గా ఎవరు ఉంటారనే డిస్కషన్ జరుగుతోంది. గత సీజన్‌లో ముంబై జట్టుకు హార్దిక్ పాండ్యాను కెప్టెన్ చేయడం కీలక పరిణామం. ఆ సమయంలో రోహిత్ శర్మ అభిమానులు కామెంట్లతో సోషల్ మీడియాను షేక్ చేశారు. నెక్ట్స్ ఇయర్ ముంబైకి ఆడొద్దని సూచిస్తున్నారు. అదలా ఉండగానే రోహిత్ ముంబై జట్టు తరఫున ఆడరని, మరో జట్టుకు వెళతారనే ప్రచారం జరుగుతోంది. రోహిత్ శర్మ పంజాబ్ జట్టు తరఫున ఆడతారనే ఊహాగానాలు వచ్చాయి. లక్నో సూపర్ జెయింట్స్ తరఫున ఆడతారని ప్రచారం జరుగుతోంది. మరో అడుకు ముందుకేసి రోహిత్ శర్మను కొనుగోలు చేసేందుకు లక్నో జట్టు రూ.50 కోట్లు కేటాయించిందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే అంశాన్ని స్పోర్ట్స్ టాక్‌లో యాంకర్ ఎల్ఎస్‌జీ ఓనర్ హర్ష గోయెంకాను ప్రశ్నించారు. అందుకు గోయెంకా తెలివిగా సమాధానం ఇచ్చారు. 'మీరు చెప్పండి.. రోహిత్ శర్మ, లేదంటే ఇతరులు వేలానికి వస్తున్నారో లేదో.. మీకు తెలుసా.. ఏ కారణం లేకుండానే ఊహాగానాలు వస్తున్నాయి. అసలు ముంబై ఇండియన్స్ రోహిత్ శర్మను వదులకుంటుందా.. రోహిత్ శర్మ పేరు వేలంలో ఉంటుందా.. ఒకవేళ రోహిత్ శర్మ వేలంలోకి వస్తే.. అతని కోసం రూ.50 కోట్లు వెచ్చించొచ్చా.. మరి మిగిలిన ఆటగాళ్ల సంగతి ఎలా అని' యాంకర్‌ను ఎదురు ప్రశ్నించారు. 'ఆ ప్రశ్నకు గోయెంకా సూటిగా సమాధానం చెప్పలేదు. జట్టులోకి బెస్ట్ ప్లేయర్‌ను తీసుకోవాలని ప్రతి ఒక్కరికి ఉంటుంది. మంచి ఆటగాడు కావాలి, మంచి కెప్టెన్ కావాలని ప్రతి ఒక్కరు అనుకుంటారు. మనం కోరుకోవడం కాదు.. మనకు అందులో ఉన్నది ఏదనేది ముఖ్యం. ఉన్న దాంతో సంతృప్తి పరచుకోవాలి. ఇదే విషయం నేను కోరుకుంటాను. నేను కాదు ప్రతి ఫ్రాంచైజీ ఓనర్ ఇలానే భావిస్తారు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657